

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## ప్రజా సంక్షేమమే జగనన్న ఆశయం : ఎమ్మెల్యే



**సంగం ఫిబ్రవరి 29 ప్రభాతవార్త** ప్రజా సంక్షేమమే జగనన్న ప్రభుత్వ ఆశయమని, ప్రతి ఒక్కరి క్షేమంకోసం జగన్మోహన్‌రెడ్డి చేస్తున్న కృషి అద్భుతమని ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి ప్రశంసించారు. సంగం మండలంలోని నీలయపాళెం గ్రామంలో జరిగిన విజయిభవ యాత్రలో ఆయన మాట్లాడుతు జగనన్న సంక్షేమపథకాలు పార్టీలకు అతీతంగా అందరికి అందాయని అన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్య మంత్రి అయిన నాటి నుండి వైసిపి నాయకులు, కార్యకర్తలు రెట్టింపు ఉత్సాహంతో కృషి చేస్తున్నారని వార్ని అభినందించారు. భారతదేశంలో ఏముఖ్యమంత్రి అమలు చేయని విధంగా సంక్షేమపథకాలు అమలు చేస్తు వాలింటరీ, సచివాలయ వ్యవస్థను ప్రవేశపెట్టి ప్రజలందరికి అద్భుతమైన సేవలు అందించారని అన్నారు. మోనిపెస్టుకు నిజమైన గౌరవాన్ని ఇచ్చిన వ్యక్తి అని ప్రశంసించారు. ప్రజలందరు ఒక్కసారి ఆలోచించాలని రానున్న ఎన్నికలలో మరోసారి జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా పట్టాభిషేకం చేయాలని ఆయన కోరారు. మండలపార్టీ అద్యక్షులు పులగం శంకర్‌రెడ్డి, కంఠాబత్తిన రఘునాదరెడ్డి, రావుల ప్రసాద్‌గౌడ్, మైనార్టీనాయకులు కరిముల్లా, మాజీ జడ్పిటిసి దేవసహాయం, నీలాయపాళెం నాయకులు పెద్దఎత్తున పాల్గోన్నారు.

## పేదలకు అండగా సీఎం సహాయనిధి : ఎంపీ ఆదాల



**నెల్లూరు రూరల్, ఫిబ్రవరి 29, ప్రభాతవార్త** నెల్లూరు నియోజకవర్గానికి సంబంధించిన పలువురికి నెల్లూరు పార్లమెంట్ సభ్యులు, రూరల్ వైఎస్సార్‌సీపీ అభ్యర్థి ఆదాల ప్రభాకర్‌రెడ్డి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కులను పంపిణీ చేయడం జరిగింది. గురువారం నెల్లూరుఎంపీ కార్యాలయంలో ముగ్గురు బాధితులకు రూ.5.7 లక్షల విలువైన సీఎంఆర్ చెక్కులను ఆయన అందించారు. ఈ సందర్భంగా ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ వైద్య నారాయణ హరి ఎంతో మంది పేదలు వైద్యం చేయించుకోలేక ఇబ్బందులు పడుతున్నారని, గ్రహించిన మన రాష్ట్ర సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పేదల పక్షపాతిగా వ్యవహారించి వాళ్ల కష్టాలను గ్రహించి చెప్పిందే తరువుగా సీఎం రిలీఫ్ ఫండ్ రిలీజ్ చేసి పేదలకు అండగా నిలుస్తున్నాడని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా లబ్ది పొందిన బాధితులు ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## పాఠశాలలో చోరి ..

**వరికుంటపాడు, ఫిబ్రవరి 29, ప్రభాతవార్త :** మండలంలోని గువ్వాడి గ్రామంలో ఉన్న ప్రాథమికోన్నత పాఠశాలలో బుధవారం రాత్రి దొంగలు పడిన విషయాన్ని గురువారం ఉపాధ్యాయులు గుర్తించి స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఎస్సై తిరుపతయ్య తెలిపిన వివరాల మేరకు గువ్వాడి ప్రాథమికోన్నత పాఠశాల లో బుధవారం యధావిధిగా తరగతులు అనంతరం తాళాలు వేసుకొని వెళ్ళార ని, గురువారం ఉదయం ఆయా వచ్చి రూములు శుభ్రం పరుస్తుండగా ప్రధానోపా ధ్యాయుల రూము తాళాలతో పాటు, మరోక గది తాళాలు సైతం పగళకొట్టి ఉన్నారనీ, అందులో ఉన్న నాడు నేడు కు సంందించి గోల్డ్ మెడల్ కంపెని ఎనిమిది సీలింగ్ ఫ్యాన్ లు, పిల్లలకు అందజేసే చిక్కిలు, రాగిపిండి ప్యాకెట్‌లతో పాటు శానిటరీ ఆయిల్ డబ్బాలను తీసుకువెళ్ళినట్లు ప్రధానోపాధ్యాయురాలు కృష్ణకుమారి గుర్తించి, పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు ఎస్సై తెలిపారు. విషయం తెలుసుకున్న ఎస్సై తిరుపతయ్య ఘటన స్థలానికి వెళ్ళి పరిశీలించారు. అలాగే మండల విద్యాశాఖాధికారి షేక్ షావుద్దిన్ సైతం పాఠశాలను పరిశీలించారు.



## వేలంపాటల ఆదాయం రూ.96.6లక్షలు



**వలేటివారిపాలెం ఫిబ్రవరి 29, ప్రభాతవార్త** మాలకొండ శ్రీ మాలా ్యద్రి లక్ష్మీనరసింహస్వామి ఆలయ సన్నిధి లో గురువారం వేలంపాటల కార్యక్రమాన్ని మూడోసారి నిర్వహించారు. 5 ఐటమ్స్ కి వేలం నిర్వహించగా రూ.96,60,000లకు ఆదాయం సమకూరింది. స్వామివారికి భక్తులు సమర్పించు కొబ్బరిచిప్పలు పాటను రూ.17లక్షలకు, అద్దములు మరియు పోటోలు అంగడిని రూ.35,10,000లకి కంద ్లగుంట మాలకొండయ్య, కొబ్బరికాయల రెండు అంగళ్లను రూ.26,05,000కు జాలారి ప్రసాద్, ఫలహారశాల అంగడిని రూ.9,10,000లకు వంకదారి కొండయ్య, పాదరక్షల భద్రపరచు షాపును రూ.5,35,000లకి బచ్చు వెంగలరావు కైవసం చేసుకున్నారు. మాలకొండ డిప్యూటీ కమీషనర్ కె.బి.శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కందుకూరు గ్రూపు ఆలయాల అధికారి వి.వి.ఎల్ రవీంద్రనాద్, ఆలయసిబ్బంది వెంకటేశ్వర్లు, నారాయణతోపాటు పలువురు పాటదారులు పాల్గొన్నారు. గత ఏడాది కంటే ఈ ఏడాది ఈ ఐదు పాటల మీద రూ.15.56లక్షల అదనపు ఆదాయం సమకూరిందని డీసీ కె.బి శ్రీనివాసరావు తెలిపారు.

## స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ హాల్ ఏర్పాటును పరిశీలించిన ఆర్.ఓ



నెల్లూరు కార్పొరేషన్, ఫిబ్రవరి29, ప్రభాతవార్త నెల్లూరు నగరపాలక సంస్థ రూరల్ నియోజకవర్గ పరి ధిలోని కనుపర్తిపాడు ప్రియదర్శిని ఇంజనీరింగ్ కళా శాలలో 117నెల్లూరు సిటీ అసెంబ్లీ నియోజకవర్గంకు సంబంధించి ఎన్నికల స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్‌హాల్ ఏర్పాటు అవకాశాలను రిటర్నింగ్ అధికారి వికాస్‌మర్మత్ గురువారం పరిశీలించారు. ఎన్నికల పోలింగ్ ప్రక్రియ పూర్తయిన అనంతరం ఈ.వి.ఎమ్ మిష న్‌లను భద్రపరిచేందుకు, ఓట్లను లెక్కించి ఫలి తాలను వెల్లడించేందుకు కళాశాల భవనంలోని సౌకర్యాలను రిటర్నింగ్ అధికారి పరిశీలిం చారు. అనంతరం 130,131,154పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లో అన్ని మౌళిక వసతులు(ఏఎమ్ఎఫ్) కల్పించాలని రిటర్నింగ్ అధికారి సంబంధిత సెక్టార్ అఫీసర్లు, సెక్టార్ పోలీస్ ఆఫీసర్లు సూపర్వైజర్లు, బూత్‌లెవల్ అధికారులు ఆదే శించారు డి.ఆర్.ఓ లవన్న, ఆర్.డి.ఓ మలోల , అర్బ న్, రూరల్ తహశీల్దార్లు, సంబంధిత సెక్టార్ ఆఫీసర్లు, సర్వేయర్ సోమేశ్వరరావు, ఇంజనీరింగ్, స్థానిక విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఉదయగిరి సివిల్ కోర్టు స్పెషల్ మెజిస్ట్రేట్‌గా భారతిసిద్ద నియామకం



**ఉదయగిరి, ఫిబ్రవరి29, ప్రభాతవార్త** ఉదయగిరిలో జూనియర్ సివిల్ కోర్టు స్పెషల్ జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ సెంకడ్ క్లాస్‌గా భారతి సిద్ద గురువారం బాధ్యతలు చేపట్టారు. ఆమె నెల్లూరు జిల్లా కోర్టులో ఎస్సీ, ఎస్టీ పబ్లిక్ ప్రాసిక్యూ టర్‌గా విధులు నిర్వహిస్తూ ఉద్యోగ విరమణ చేశారు. ఉదయగిరి జూనియర్ సివిల్ కోర్టులో స్పెషల్ జుడిషియల్ ఆఫ్ సెంకడ్ క్లాస్‌లో బాధ్యతలు చేపట్టిన ఆమెకు కోర్టు సిబ్బంది అభినందనలుతెలిపారు. ఈ కార్యక్రమంలో లాయర్లు సందిరెడ్డి రామారావు, అల్తాఫ్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## దేశానికే ఆదర్శం సీఎం జగన్- మంత్రి కాకాణి



నెల్లూరు రూరల్, ఫిబ్రవరి 29, ప్రభాతవార్త ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రైతులకు అమలు చేస్తున్న పథకాలు సంస్కరణలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి అన్నారు. 2019 ఎన్నికల సమయంలో రూ.12,500 చొప్పున నాలుగు విడతల్లో రూ.50వేలు రైతాంగానికి అందిస్తామని వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వాగ్ధానం చేశారు. అధికారంలోకి వచ్చాక దాన్ని రూ.12,500 లు నుంచి రూ.13,500లకు పెంచి ఐదేళ్లలో రూ.67,500 రైతుల ఖాతాల్లో జమ చేశారు. వైఎస్సార్ పీఎం కిసాన్ పథకం కింద ఐదేళ్లలో రూ.34,288 కోట్లు రైతులకు సీఎం జగన్ ఆర్థిక సాయం అందజేశారు. తద్వారా ఒక్కో రైతుకు రూ.67,500 అందింది అన్నారు. చంద్రబాబు ప్రభుత్వం చెల్లించకుండా వదిలి వెళ్లిన బకాయిలను సైతం రైతులకు చెల్లించటంతో పాటు ఏ సీజన్‌లో నష్టం జరిగితే అదే సీజన్‌లో నష్టపరిహారంతో పాటు ఇన్‌పుట్ సబ్సిడీ ఇస్తున్నాం, మేం రైతు భరోసా కేంద్రాలు తెచ్చాం. ఉచిత పంటల భీమా తెచ్చిన ఘనత మనదన్నారు. ఈ క్రాప్ బుకింగ్ ద్వారా పారదర్శకమైన వ్యవసాయ విధానాన్ని తెచ్చి ఉచిత పంటల భీమాతో పాటు వ్యవసాయ సలహా మండలి ఏర్పాటు చేశామన్నారు. సున్నా వడ్డీకే పంట రుణాలు ఇచ్చాం. డ్రిప్ ఇరిగేషన్ బకాయిలు కేంద్రం ప్రకటించని పంటలకు కూడా రాష్ట్ర ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పిస్తోందని అన్నారు. ఇవన్నీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి తీసుకున్న నిర్ణయాలన్నారు. గతంలో ధాన్యంకొనుగోళ్లు ఎలా సాగేవో అందరికి తెలుసు. ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రైతులు తీసుకెళ్లే రకరకాల కారణాలతో రెండు, మూడు రోజులు ఆపేవారు, బాడుగగకు తెచ్చిన ట్రాక్టర్లు, లారీలు ధాన్యాన్ని దింపేసి వెళ్లిపోవడంతో రైతులు ఎంతో కొంత ధరకు ధాన్యాన్ని అమ్ముకునే వారు. ఇప్పుడు నెల్లూరు జిల్లాలో లేట్ ఖరీఫ్, ఎర్లీ రబీ, కోతలు ప్రారంభమయ్యాయి. కానీ చంద్రబాబునాయుడు హయాంలో పుట్టి రూ.12,500కు అమ్మారు. కానీ ఇవాళ పుట్టి గిట్టుబాటు ధర రూ.18వేలు ఉంది. అయితే రూ.23,500 నుంచి రూ.24 వేలు వరకు పుట్టీ ధాన్యం అమ్ముడు అవుతోంది. ప్రభుత్వం నిర్ణయించిన కనీస మద్దతు ధర కన్నా 30శాతం అధికంగా అమ్ముతోంది. గత ప్రభుత్వంలో 30 శాతం తక్కువకే అమ్మితే ఈ ప్రభుత్వంలో 30 శాతం అధిక ధరకు రైతులు ధాన్యాన్ని అమ్ముకుంటున్నారు. అంటే రైతులు దాదాపు రెట్టిం పు లాభం పొందుతున్నారు. గతంలో అమ్ముడు పోయిన రూ.12వేలు ఎక్కడా..? ఇప్పుడు రూ.24 వేలు ఎక్కడా...? దాదాపు 100శాతం ధర పెరిగి రైతులు లబ్ధి పొందుతున్నారు. విద్యుత్ రంగంలో ఫీడర్లు, సబ్ స్టేషన్లు, ట్రాన్స్‌ఫార్మర్లు, పవర్ ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయగలిగాం కాబట్టి వ్యవసాయానికి సాఫీగా పగటి పూట 9 గంటలు ఇస్తున్నాం. ఇవాళ యూనిట్ ఎంత అయినా కొనుగోలు చేసి ఉచితంగా విద్యుత్ ఇస్తున్నాం. చంద్రబాబు హయాంలో విద్యుత్ బకాయిలు రూ.8,840 కోట్లు పెట్టి పోతే వాటిని చెల్లించాం. క్రమం తప్పకుండా రూ.43,744 కోట్లు చెల్లించాం, ఆక్వా రైతులకు యూనిట్ విద్యుత్ రూ.1.50లకే అందజేస్తున్నాం. ఆయిల్ ఫాం రైతులకు సబ్సిడీ ఇచ్చాం. గతంలో ఫాం మెకనైజేషన్ పేరుతో రైతు రథాలు తెచ్చి కమీషన్లు కొట్టేశారు. కానీ ఇప్పుడు వైఎస్ఆర్ యంత్ర సేవా పథకం కింద ట్రాక్టర్లు, పనిముట్లు అంద జేశాం. ప్రకృతి వైపరీత్యాలు జరిగితే 80శాతం విత్తనాలు సబ్సిడీ ఇచ్చాం. వైఎస్సార్ సున్నా వడ్డీ కింద పంట రుణాలు ఇచ్చాం. అందుకే ధైర్యంగా వ్యవసాయం సుసంపన్నం చేశాం అని చెబుతున్నాం. రాష్ట్రానికి సౌభాగ్యం అనే పుస్తకాన్ని ముద్రించాం. రాష్ట్ర రైతాంగానికి వైఎస్సార్ రైతు భరోసా కింద ఏమైతే హామీ ఇచ్చారో దాన్ని సీఎం జగన్ నిలబెట్టుకోగలిగారు. గతంలో చంద్రబాబు బేషరుతుగా రూ.87,612 కోట్లు రుణమాఫీ చేస్తామని చెప్పారు. దానికి రూ.24వేల కోట్ల వడ్డీ కలిపితే సుమారుగా రూ.1.11 లక్షల కోట్లు రైతు రుణమాఫీ చెల్లించాల్సి ఉండగా, దాన్ని ఎగగొట్టడానికి కోటయ్య కమిటీని చంద్రబాబు వేశాడు. కోటయ్య కమిటీ కాస్త కోతల కమిటీ అయిపోయింది. ఐదు విడతల్లో రూ.1.50 లక్షలు ఇస్తా.. కుటుంబానికి ఒకరికే ఇస్తా.. స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం ఇస్తానని చెప్పాడు. బాబు షూరిటీ – భవిష్యత్తుకు గ్యారంటీ అన్న పేరుతో గతంలో రైతు సాధికార సంస్థ ద్వారా రుణ ఉపశమన అర్హత పత్రాలు ఇచ్చారు. ఈ రుణ ఉపశమనల అర్హత పత్రాల మీద టీడీపీ నాయకులు సమాధానం చెప్పాలి. పోని రుణం మొత్తం ఇచ్చాడా అంటే అది లేదు. రుణాలకు సంబంధించిన వడ్డీలు ఏమో రూ.24 వేల కోట్లు పైనే ఉంటే ఐదు విడతల్లో కలిపి చంద్రబాబు ఇచ్చింది కేవలం రూ.15వేల కోట్లు మాత్రమే. అది వడ్డీలకు కూడా చాలలేదు. వైఎస్సార్ రైతు భరోసా కార్యక్రమం రాష్ట్రంలో సమర్థవంతంగా అమలు చేశాం. ఈ కార్యక్రమం అమలులో అధికారుల భాగస్వామ్యం ఉంది. వారి అందరికి పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు. ముఖ్యమంత్రి చేతుల మీదుగా లబ్ధి అందుకున్న రైతు సోదరులు అందరికి హృదయపూరక్వక అభినందనలు. వైసీపీలో వలసలపై మీడియా అడిగిన ప్రశ్నకు సమాధానం ఇస్తూ.. ఇమడలేని వారు రాజీనామాలు చేసి వెళ్లిపోవడం చాలా సహజం. ఎంపీ అభ్యర్థిని త్వరలో పార్టీ అధిష్టానం ఫైనల్ చేస్తుంది. పవన్ కళ్యాణ్.. నిన్నటి దాకా పిచ్చోడు, ఉన్మాదపోడు అని అనుకున్నాం అది దాటి మాట్లాడుతున్నాడు. జనం రాకపోయే సరికి ఏం మాట్లాడాలో అర్ధం కాక ఇష్టమొచ్చినట్లు మాట్లాడాడు. నిన్న తాడేపల్లి గూడెం సభ ద్వారా నేను నాయకుడిని కాదు.. పిచ్చోడిని నమ్మి తనకు ఓట్లు వేయవద్దని చెప్పకనే చెప్పాడు. పవన్ ద్వారా ఓట్లు బదిలీ అవుతాయని చంద్రబాబు భావిస్తే అంతకంటే పిచ్చి మరొకటి ఉండదు. స్థాయిలేని వ్యక్తుల మాటలు పట్టించుకోవాల్సిన అవసరం లేదు. వారి గురించి మాట్లాడటమే దండగ అన్నారు.

## అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి ఏర్పాట్లు పటిష్టంగా ఉండాలి



**కావలి, ఫిబ్రవరి 29 ప్రభాతవార్త** రానున్న అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి అన్ని ఏర్పాట్లను పటిష్టంగా నిర్వహించాలని నెల్లూరు జిల్లా కలెక్టర్ యం.హరినారాయణన్ కావలి ఆర్డీవో శీనానాయక్‌ను ఆదేశించారు. గురువారం కావలి విశ్వోదయ ఇంజనీరింగ్ కళాశాలను పరిశీలించారు. ఈవియంలను భద్రపర్చడం, ఈవియంల ర్యాండమైజేషన్, కమీషనింగ్, డిస్ట్రిబ్యూషన్ శిక్షణా కార్యక్రమాలు నిర్వహించేందుకు ఈ కళాశాలను తనిఖీ చేశారు. నిబంధనలకు అనుగుణంగా కళాశాలలో అనువుగా వుండే గదులను కలెక్టర్ పరిశీలించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఈవియంల భద్రత, స్ట్రాంగ్ రూమ్‌ల కోసం శిక్షణా తరగతులు నిర్వహించాలన్నారు. పోలింగ్ మెటీరియల్ డిస్ట్రిబ్యూషన్, ఎన్నికల విధుల కోసం వచ్చే సిబ్బందికి భోజనం ఏర్పాటు చేసే అనువైన ప్రదేశాలను కూడా సిద్దం చేయాలన్నారు. ఎన్నికల కమీషన్ నిబంధనల ప్రకారం జిల్లా ఎన్నికల అధికారిగా ప్రతి నియోజకవర్గంలో ఈవియంల భద్రత కోసం స్ట్రాంగ్ రూమ్‌లు, ట్రైనింగ్, నామినేషన్ల స్వీకరణ, స్క్రూటీనికి అనువుగా వున్న ప్రదేశాలను తనిఖీ చేయాల్సి వుంటుందని కలెక్టర్ చెప్పారు. ఎన్నికల షెడ్యూల్ విడుదలైన తర్వాత చేయాల్సిన పనులను ఆర్డీవోతో చర్చించడం జరిగిందన్నారు. ఎన్నికల నిర్వహణ కోసం అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని ఆదేశించడం జరిగిందన్నారు. కావలి నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి కార్యాలయం కోసం కావలి ఆర్డీవో కార్యాలయాన్ని పరిశీలించారు. నామినేషన్ల స్వీకరణ, పరిశీలన, అభ్యర్దులు వేచి వుండే హాలు అనువుడా వుండేలా చూసుకోవాలన్నారు. కలెక్టర్ వెంట ఆర్డీవో శీనానాయక్, తహశీల్దార్ నగేష్, మున్సిపల్ కమిషనర్ శ్రావణ్‌కుమార్, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## నోడల్ అధికారులు ఎన్నికల విధులపై పూర్తిస్థాయిలో దృష్టిపెట్టాలి



**నెల్లూరు అర్బన్, ఫిబ్రవరి29, ప్రభాతవార్త** ఎన్నికల నిర్వహణ కోసం నియమింపబడిన నోడల్ అధికారులు ఇకపై ఎన్నికల విధులపై పూర్తిస్థాయిలో దృష్టి పెట్టాలని కలెక్టర్ హరినారాయణన్ సూచించా రు. గురువారం తిక్కన ప్రాంగణంలో ఎన్నికల నోడల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ హరినారాయణన్ మాట్లాడుతూ నోడల్ అధికారులు చేయవలసిన పనులకు సంబంధించి చెక్‌లిస్టు తయారు చేసుకుని ఆ ప్రకారం పని చేయాలన్నారు. ఎన్నికల పకడ్బందీగా నిర్వహజంచడానికి సెంట్రల్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. సోమవారం నుండి నగరపాలక సంస్థ కార్యాలయంలోని 24/7 కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేస్తున్నామని, అందుకు అను గుణంగా ప్రతినోడల్ అధికారికి సంబంధించిన మూడు షిఫ్టుల్లో సిబ్బంది నియమించుకోవాలన్నారు. ఈ సమావేశంలో డిఆర్‌ఓ లవన్న, నోడల్ అధికారులు బాపిరెడ్డి, సుస్మితరెడ్డి, కన్నమనాయుడు, పద్మావతి, సురేష్ తిరుపతయ్య, పలువురు పాల్గొన్నారు. ఈ సమావేశంలో డిఆర్‌ఓ లవన్న, కలెక్టర్ ఏవో శర్మ, ఎలక్షన్ తాహాశీల్దార్ సుబ్రహ్మణ్యం, పలువురు తాహాశీల్దార్లు, డీటీలు సీనియర్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## రాష్ట్రాన్ని సంక్షేమ బాటలో నడిపిస్తాం



**నెల్లూరు ఫిబ్రవరి 29, ప్రభాతవార్త–వైద్యం** టీడీపీ అధికారంలోకి రాగానే రాష్ట్రాన్ని సంక్షేమబాటలో పయనింపచేస్తామని తెలుగుదేశం పార్టీ మాజీమంత్రి పొంగూరు నారాయణ వివరించాడు. గురువారం నగరంలోని 6వ డివిజనులో నారాయణ బాబుష్యూ రిటీ–భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో పాల్గొ న్నాడు. ఆ డివిజను నేతలు ఆయనకి ఘనంగా స్వా గతం పలికారు. ప్రతి ఇంటికి వెళ్ళి ప్రజల సమ స్యలు ఏమైనా ఉన్నాయని అడిగితెలుసుకున్నాడు. రానున్న ఎన్నికల్లో చంద్రబాబుకి మద్ధతు పలకాలని కోరాడు. సైకిల్ గుర్తుపై ఓటువేసి టీడీపీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన విజ్ఞప్తిచేశాడు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ మార్చి 2న చంద్రబాబు నెల్లూరుకి వస్తున్నాడని, వేమిరెడ్డి ప్రభా కర్‌రెడ్డి వారి అనుచరులు జిల్లాలోని అన్ని నియోజ కవర్గాల నుంచి ప్రజా ప్రతినిధులు, నాయకులు అధిక సంఖ్యలో పార్టీలో చేరుతున్న నేపథ్యంలో వీపి ఆర్ కళ్యాణమండపంలో సభ ఏర్పాటు చేశామ న్నా డు. ప్రజల వద్దకు వెళుతుంటే టీడీపీకి అనూహ్య స్పందన వస్తోందని ఆయన ఆనందాన్ని వ్యక్తం చేశాడు. వైసీపీ పాలనతో విసిగిపోయిన ప్రజలు ఆపార్టీని ఇంటికి పంపేందుకు సిద్ధంగాఉన్నారని అర్థం అవు తోందని అన్నాడు. దోమలులేని నగరంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని వివరించాడు. 2014 నుంచి 2019వరకు టీడీపీ చేపట్టిన డెవలప్ మెంట్‌ని ప్రజలు గుర్తుచేస్తున్నారని చెప్పాడు. నగరాన్ని అం దంగా తీర్చిదిద్దేందుకు అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ సిస్టమ్ తెచ్చామని, సుమారు 86శాతం పనులు కూడా అప్పుడు పూర్తిచేయడం జరిగిందని, మిగిలి పోయిన పనులను ఈఐదేళ్లలో వైసీపీ పూర్తిచేయలేకపోవడం దారుణమ న్నాడు. నిరుపేదలకు ఇళ్ళు పంపిణీ చేస్తా మని, సంగం బ్యారెజీ నుం చి నెల్లూరు నగరానికి ప్రతిఇంటికి స్వచ్చమైన తాగునీటిని అంద చేస్తామని నారాయణ తెలిపాడు. ఏసీ బస్టాండ్లు, అన్న క్యాంటీ న్లు, నెక్లెస్‌రోడ్డు, స్వర్ణాలచెరువుల అభివృద్ధి, నగరమంతా అంతర్గత రోడ్లలతోపాటు పెండింగ్ పనులను పూర్తిచేస్తానని ఆయన హామీఇచ్చాడు. ప్రజలంతా సైకిల్‌గుర్తుకు ఓటువేసి అత్యధిక మె జార్టీతో గెలిపించాలని ఆయన కోరాడు.

## మహిళ ఒక శక్తిగా ఎదగాలి - కాకర్ల



విింజమూరు,ఫిబ్రవరి29,ప్రభాతవార్త : ప్రతి మహిళ ఒక శక్తిగా సమాజంలో ఎదగాలని ఉదయగిరి నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ ఇన్‌చార్జ్ కాకర్ల సురేష్ పేర్కొన్నారు. గురువారం వింజమూరులోని కాకర్ల చారిటబుల్‌ట్రస్ట్ కార్యాలయంలో మహిళాశక్తికి వందనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో కాకర్ల సురేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో నేడు మారిన టెక్నాలజీని ఉపయోగించుకొని ఎంతగానో ఎదిగారన్నారు. తాను ఎన్నో ప్రాంతాల్లో ఉద్యోగ, వ్యాపారాల రీత్యా పర్యటనలు చేసి గమనించానన్నారు. తాము తమ ట్రస్ట్ ద్వారా మహిళలు ఎంతగానో ఎదగాలని తమట్రస్ట్ ద్వారా ప్రోత్సహిస్తున్నా మన్నారు. రానున్న ఎన్నికల్లో నియోజకవర్గ ప్రజలు తనను ఆదరించి అఖండ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు.

## కలికి విగ్రహం కూలిపోవడం కావలి ప్రజల హృదయాల్ని కలిచివేసింది



**కావలి, ఫిబ్రవరి 29 ప్రభాతవార్త :** కావలి పట్టణంలోని ఉదయగిరి బ్రిడ్జి సెంటర్‌లో వున్న దివంగత మాజీ మంత్రి కలికి యానాదిరెడ్డి విగ్రహం కూలిపోవడంతో కావలి ప్రజల హృదయాల్ని కలిచివేసిందని టిడిపి కావలి అసెంబ్లీ అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డి తెలిపారు. గురువారం విగ్రహం కుప్పకూలిన ప్రదేశాన్ని ఆయన టిడిపి అనుయాయులతో పరిశీలించారు. ఏరియా వైద్యశాలలో భద్రపరిచిన విగ్రహాన్ని చూశారు. అనంతరం ఆయన మాట్లాడారు. కలికి విగ్రహం కూలిపోయిన సంఘటనలో న్యాయవిచారణ జరపాలని డిమాండ్ చేశారు. పోలీసులు యుద్ధప్రాతిపదికన న్యాయవిచారణ చేపట్టాలన్నారు. వాస్తవాల్ని కావలి ప్రజలకు తెలియజేయాలన్నారు. విగ్రహం కూలిపోవడం పట్ల కలికి అభిమానులలో ఆందోళన తలెత్తిందన్నారు. రానున్న ఎన్నికలలో తాను కావలి ఎమ్మెల్యేగా, చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా గద్దెనెక్కడం ఖాయమన్నారు. రానున్న కలికి వర్ధంతి సభను విగ్రహ కమిటీ బాధ్యులతో కలిసి బాగా నిర్వహిస్తామన్నారు. ఆయన వెంట తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్దఎత్తున తరలివచ్చి పాల్గొన్నారు.

## కట్టువపల్లి ఘటనపై దేశం నేతలు ఖండన



**మనుబోలు, ఫిబ్రవరి 29, ప్రభాతవార్త :** ఫిబ్రవరి 26వ తేదీ కట్టువపల్లి గ్రామంలో బాబు షూరిటీ–భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో దాడికి ప్రయత్నించిన వైసీపీ అనుచరుడు బల్లి వెంకటయ్య చర్యను తెలుగుదేశం పార్టీ నాయకులు ఖండించారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో గురువారం ఉదయం దేశం నాయకులు ప్రెస్‌మీట్ ఏర్పాటు చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా పార్టీ అధ్యక్షులు గాలి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రశాంతంగా ఉన్న కట్టువపల్లిని సోమిరెడ్డి కాలు పెట్టి నాశనం చేశాడని వైకాపా నేతల ఆరోపణలను ఖండించారు. సర్వేపల్లి నియోజకవర్గంలో నీ వలనే ప్రశాంతత లేదని ఆరోపించారు. కట్టువపల్లి గ్రామంలో అభివృద్ధి పరిగెత్తుతుందని చెప్పడం ఆ గ్రామం వెళ్లి చూస్తే అర్థమైందని, రోడ్డు అంతా గుంతలు, ఎస్టీ కాలనీలో గిరిజనులు ఇళ్లు విప్పుకోమని చెప్పి ఇళ్లు నిర్మించకుండా వారిని గాలికొదిలేశారని రామకృష్ణారెడ్డి తెలిపారు. తమ పార్టీ నాయకుడిపై బల్లి వెంకటయ్య గడ్డపార ఎత్తుకుని వేస్తే తమ పార్టీ నాయకులపై ఐదు మందిపై 307 కేసులు పెట్టడం ఎంత వరకు సమంజసమని నిలదీశారు. కట్టువపల్లి గ్రామంలో వైసీపీ మొత్తం ఖాళీ అయిపోయిందన్న అక్కసుతో తమ పార్టీ నాయకులపై కేసులు బనాయించారని ఆరోపించారు. మండలంలో తెలుగుదేశం పార్టీలో అనేక మంది చేరుతున్నారని, కొమ్మలపూడి తెలుగుదేశం పార్టీలో చేరారని వైకాపా నాయకులకు తమ పార్టీకి పెరుగుతున్న ఆదరణ చూసి భయం మొదలైందని చెప్పారు. రాబోవు 2024ఎన్నికల్లో టీడీపీ గెలిచి ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు తమ నాయకుడు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి మంత్రి కాబోతున్నాడని, ఎవరెవ్వరూ ఏమి చేశారో గుర్తు పెట్టుకుని మీ సంగతి చూస్తామని రామకృష్ణారెడ్డి ఈ సందర్భంగా హెచ్చరించారు. ఇదే సమావేశంలో సీనియర్ నాయకులు పొన్నూరు రామకృష్ణయ్య మాట్లాడుతూ ఆ రోజు బల్లి వెంకటయ్య గడ్డపార ఎత్తుకుని మా నాయకునిపై దాడి చేయబోయారని, ఆ సమయంలో మా నాయకుడు చంద్రమోహన్‌రెడ్డి నివారిస్తే వెంకటయ్య చేతిలో గడ్డపార దూరంగా పారేసి పెద్ద గొడవ జరగకుండా నివారించారని రామకృష్ణయ్య తెలిపారు. అదే గడ్డపార తీసుకుని వెంకటయ్య దాడి చేసి ఉంటే పరిస్థితి ఏమిటని రామకృష్ణయ్య ప్రశ్నించారు. ఇలాంటి చర్యలను ఏ పార్టీ వారైనా ఖండించాలని కోరారు. అనంతరం వెంకటయ్య ఇంటిపై దాడి చేసి మా నాయకుడు మహేంద్రను కొట్టబోవడమే కాకుండా కారు అద్దాలు పగలగొట్టాడని టపాసులు కాల్చే వ్యక్తిపై నానా దుర్భాషలాడుతూ దాడికి ప్రయత్నించాడని, ఈ చర్యను అందరూ చూశారని తెలిపారు. ఇక కట్టువపల్లి, కొలనకుదురు గ్రామంలో రాష్ట్ర వ్యవసాయ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి జైకాన్ నిధులు రూ.4కోట్లు మంజూరు చేశారని, ఇప్పుడు వైకాపా ప్రభుత్వం కాంట్రాక్టర్లు నాశిరకంగా పనులు చేశారని విమర్శించారు. కట్టువపల్లిలో జరిగిన సభ స్టేషన్, సిమెంటు రోడ్లు, వీది దీపాలు మా ప్రభుత్వం వలే జరిగాయని చెప్పారు. వైకాపా నాయకులు వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలని ఆయన హితవు చెప్పారు. ఎస్సీ సెల్ అధ్యక్షులు రాయపాటి కిరణ్‌కుమార్ మాట్లాడుతూ ముందు రోజు వెంకటయ్య ప్లెక్సీలు చించివేశాడని, అయినా మా నాయకులు ఓర్చుకున్నారని, మళ్ళీ ఫ్రోగ్రాం జరిగే రోజు వెంకటయ్య మా నాయకులు, మా కార్యకర్తలను కొట్టాలరని తెలిపారు. 200 మంది కార్యకర్తలపైన గడ్డపార ఎత్తుకుని వచ్చి వెంకటయ్య చేసిన దౌర్జన్యాన్ని ఖండించాలని తిరిగి మాపైనే కేసులు పెట్టడం అన్యాయమని కిరణ్ చెప్పారు. జిల్లా కార్యదర్శి నూనె లక్ష్మయ్య మాట్లాడుతూ ఇలాంటి వ్యక్తుల వల్ల పార్టీలకు ప్రమాదం అని, ఏ పార్టీలో ఉన్న వారిని ఖండించాలని కోరారు. ఇలాంటి వారిని దూరంగా పెట్టాలని సూచించారు. అభివృద్ధి విషయంలో అందరూ కలిసి మాట్లాడుకోవడానికి తప్ప ఇలాంటి గొడవలు చేసే వారిని దూరంగా పెట్టాలని, వారిపై చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా దాడి ఘటనను ఖండించారు. ఈకార్యక్రమంలో టీడీపీ నాయకులు పచ్చిపాల రామిరెడ్డి, శివుడు రాజాగౌడ్, చల్లగిరి ప్రసాద్, చింతల వెంకటేశ్వర్లు, పుట్టా మస్తాన్, కే.సుధీర్, రేవంత్‌రెడ్డి, చల్లగిరి చిట్టిబాబు, జి.రవి తదితరులు పాల్గొన్నారు.

## అభిమాన నేత మాజీ మంత్రి కలికి విగ్రహం కూలడం బాధాకరం



**కావలి, ఫిబ్రవరి 29 ప్రభాతవార్త :** కావలి పట్టణ నడిబొడ్డున ఉదయగిరి సెంటర్‌లో వున్న అభిమాన నేత, మాజీ మంత్రి కలికి యానాదిరెడ్డి విగ్రహం కూలిపోవడం ఎంతో బాధాకరమని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి తెలిపారు. కలికి విగ్రహం సెంటర్‌కు ఎమ్మెల్యే అనుయాయులతో గురువారం హుటాహుటిన సందర్శించారు. విగ్రహాన్ని ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. కలికి కాంస్య విగ్రహం క్రింద బేస్‌లో తుప్పుపట్టిందన్నారు. రాత్రి వాహనం టర్నింగ్ తిప్పడంలో వైర్లు విగ్రహానికి తగిలి కూలిపోయిందన్నారు. సిసి పుటేజ్‌లు చూసి నిజానిజాలు నిర్ధారించడం జరుగుతుందన్నారు. విగ్రహానికి ఎటువంటి డ్యామేజ్ కాలేదన్నారు. త్వరలో విగ్రహాన్ని పునఃప్రతిష్ట చేస్తామన్నారు. కూలిన కలికి విగ్రహంపై ఎవరు రాజకీయాలు చేయవద్దన్నారు. విమర్శలు చేయవద్దన్నారు. అందరు సంయమనం పాటించాలన్నారు. విగ్రహ కమిటీ చైర్మన్ కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి మాట్లాడుతూ విగ్రహం బేస్ దెబ్బతినడం వల్ల ఎవరో పిచ్చోడు విగ్రహాన్ని పట్టుకోవడంతో కూలిపోయిందన్నారు. కావలి ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి నాయకత్వంలో త్వరలో కలికి విగ్రహాన్ని పునఃప్రతిష్ట చేస్తామని తెలిపారు.

## పదవివిరమణ చేసిన ఎంఇఒ కళాదర్‌కు సన్మానం



**చేజర్ల ఫిబ్రవరి 29 ప్రభాతవార్త:** చేజర్ల మండలంలో మండల విద్యాశాఖాధికారిగా పనిచేస్తు గురువారం పదవి విరమణ చేసిన పి.కళాదర్‌ను మండల ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా జిల్లా ఎఎంఒ జి.సుధీర్‌బాబు హాజరైయ్యారు. అలాగే చేజర్లలోని ఎంపిపి మెయిన్ స్కూల్‌లో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఎంపిడిఒ కార్యాలయం నుండి మేళ తాళాలతో ఎంపిపి స్కూల్ వద్దకు ఉపాధ్యాయుల బృందం తీసుకొని వెళ్లారు. అనంతరం గజమాలలు ,శాలు వాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పాల్గొన్న వక్తలు మాట్లాడుతు కళాధార్ మండల విద్యాశా ఖాధికారిగా ఉత్తమ సేవలు అందించారని కొనియాడారు. అలాగే అకింత భావంతో పనిచేసేవారని పలువురు ప్రశంసించారు. ఉపాధ్యాయులందరితో సఖ్యతగా సౌమ్యంగా ఉండేవారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో చేజర్ల ఎంఇఒ మస్తానయ్య, చేజర్ల ఎంపిపి తోమాటి విజయబాస్కర్‌రెడ్డి, మాజీ ఎంపిపి రావి పెంచలరెడ్డి, ఉపాధ్యాయులు, మాదల రవిబాబు, ఎన్ రమణయ్య, నరహరి, ఆర్ వెంకటకృష్ణారెడ్డి తదితరు లు పాల్గొన్నారు.

## అప్రకటిత కరెంట్‌కోతలు;ఇబ్బందులు పడుతున్న ప్రజలు

**కలిగిరి,పిబ్రవరి29, ప్రభాతవార్త ;** మండల కేంద్రమైన అప్రకిటత కరెంట్కఓతలు అదికమైనాయి. ఏదో వేసవికాలంలో మే, జూన్ మాసాలలో కరెంట్‌కోతలుఉంటుండడగా ఈసంవత్సరం పిబ్రవరి నెలలోనే రోజుకు నాలుగైదుసార్లు, ఒక్కోసారి అనేక సార్లు కరెంట్ పోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. దీనితో అసలు కరెంట్‌కోతలా?లేక సిబ్బంది చేతివాటమా అంటూ ప్రజలు ఆరోపణలు చేస్తున్నారు. అసలే పరీక్షల కాలం నేటినుండి ఇంటర్‌విద్యార్థులకు పబ్లిక్ పరీఓలు జరుగుతున్న దృష్యా కరెంట్ అదికంగా పోవడంతో తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. పిబ్రవరిలోనే ఎండలుకూడా అధికంగా కాయడం, కరెంట్‌కోతలు అదే మోతాదులో ఉండడంతో ప్రజలకు పిబ్రవరిలోనే మేనెల కనిపిస్తుంది. ఈ కోతలు ఇలాగే కొనసాగితే పరీక్షాకాలంలో విధ్యార్దులు ఇబ్బందులు పడడమేకాకుండా ప్రజలకు ఇబ్బందులు తప్పవంటున్నారు. ఇప్పటికైనా అదికారులు అప్రకటితకోతలనుండి ప్రజల్ని కాపాడాలంటున్నారు.

## విద్యార్థినీ విద్యార్థులు బంగారు భవిష్యత్తును నిర్మించుకోవాలి

**ఉదయగిరి,ఫిబ్రవరి29,ప్రభాతవార్త :** ఉదయగిరి మండలంలోని స్థానిక ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని ఉదయగిరి పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వి.గిరిబాబు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు విద్యార్థి స్థాయి నుండే క్రమశిక్షణతో బాగా చదువుకుని బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని సూచించారు. విద్యార్థులు ఇతర వ్యాపకాల మీద దృష్టి మరల్చకుండా చదువుపై ఏకాగ్రత చూపాలని చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని కోరారు. కొత్త వ్యక్తులతో స్నేహం చేయకుండా, వారు ఇచ్చే తినుబండారాలు లాంటివి తీసుకోవద్దని వారికి సూచించారు. విద్యార్థినీ విద్యార్థులు వారి తల్లిదండ్రులతో స్నేహంగా మెలిగి ప్రతి విషయాన్ని వారితో పంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉదయగిరి ఎస్సై కర్నాటి ఇంద్రసేనారెడ్డి, స్కూల్ విద్యార్థినీ విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విచారణ అధికారిని మార్చండి

**నెల్లూరు అర్బన్,ఫిబ్రవరి29,ప్రభాతవార్త :** నెల్లూరు జిల్లా అధికారిపై విచారణ అధికారిగా నియమించిన అధికారిని మార్చాలంటూ దళిత గిరిజన హక్కుల పరిరక్షణ కమిటీ సమితి తరుపున కేసీ పెంచలయ్య, కొప్పల రఘు గురువారం కలెక్టర్ కార్యాలయంలో డిఆర్ఓ లవన్న కలిసి వినతిపత్రం అందించారు. ఈ క్రమంలో జిల్లా శాఖ అధికారి ఫిర్యాదు దారులపై ఇప్పటికే కక్ష సాధింపులు పాల్పడుతున్నా రని, జిల్లాశాఖ అధికారి ద్వారా విచారణ జరిపితే నిష్పక్షపాతంగా విచారణ జరిగేటువంటి అవకాశం లేదని, అందువల్ల ఈ విషయం పరిగణలోకి తీసుకుని విచారణ అధికారిని మార్చిమరో అధికారి ద్వారా సమగ్రగ విచారణ జరిపి న్యాయం చేయాలని, దళిత గిరిజన హక్కుల పరిరక్షణ కమిటీ సమితి తరుపున కేసి పెంచలయ్య కోప్పల రఘు కోరారు.

## భవన కార్మిక సంక్షేమ బోర్డును వెంటనే పునరుద్దరించాలి



**నెల్లూరు అర్బన్,ఫిబ్రవరి29,ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా, భవన నిర్మాణ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల మీద అని జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. అందులో భాగంగా నెల్లూరు జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు భవన నిర్మాణ కార్మికులు నిరసన కార్యక్రమాన్ని తలపెట్టారు. సంఘం జిల్లా కార్యదర్శి షేక్.ముక్తియార్ మాట్లాడుతూ, 5సంవత్సరాల నుండి భవన నిర్మాణ కార్మికులకు మరణ ప్రమాద ప్రసూతి అస్వస్థత కింద రావాల్సిన పరిహారం అందలేరు. రాష్ట్రంలో దాదాపు 40వేల క్లయిన్స్ పెండింగ్లో ఉన్నాయి. సిమెంటు, ఇసుక, ఎలక్ట్రికల్ వస్తువులు ధరల విపరీతంగా పెరిగి నిర్మాణాలు నిలిచిపోయాయి. కేంద్ర ప్రభుత్వం చట్టం ప్రకారం అమలవుతున్న భవన కార్మిక సంక్షేమ నిధి ద్వారా చెల్లించబడుతున్న క్లెయిమ్స్ పూర్తిగానిలిచిపోయాయి. వీటిని దృష్టిలో పెట్టుకుని కొన్ని డిమాండ్లతో ఈ రోజు రాష్ట్రవ్యాప్తంగా మా సంఘం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ భవనం నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డును వెంటనే పునరుద్దరించి సౌకర్యాలు కల్పించాలి, సంవత్సరాల నుండి పెండింగ్లో ఉన్న 40,000క్లేయిమ్స్ వెంటనే విడుదల చేయాల .ఇసుక అక్రమ రవాణా అని అరికట్టి భవన నిర్మాణ కార్మికులకు పనులు కల్పించాలి. యాజమాన్యం చెల్లించవలసిన పూర్తిగా వసూలు చేయాలి సుప్రింకోర్టు తీర్పు ప్రకారం 1శాతం నుండి2శాతం సేల్స్ పెంచాలి. భవన నిర్మాణ కార్మిక సంక్షేమ చట్టం 1996ను లేబర్ కోడ్ నుండి తొలగించాలి. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా గౌరవాధ్యక్షుడు కే.ఆంజనేయులు, పి.జిలాని ఖాన్, వనజమ్మ సన్నీ, తదితరులు పాల్గొన్నారు.

## నేటినుండి ఇంటర్ పరీక్షలు ప్రారంభం

**కలిగిరి,పిబ్రవరి,29,ప్రభాతవార్త;** నేటినుండి ఇంటర్ పబ్లిక్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. కలిగిరిలోని కస్తూరిభాగాంధీవిధ్యాలయం, ఎపి మోడల్ స్కూల్ విధ్యార్దులుఇంటర్ పరీఓలకు హాజరు కానున్నారు. కలిగిరిలోని ఆదర్శపాఠశాలలో ఇంటర్ మొదటిసంవత్సరం పరీక్షలు నేటి నుండి ప్రారంభమవుతుండగా ద్వీతీయ సంవత్సరం ఇంటర్ పరీక్షలు మార్చి2వతేదీన ప్రారంభమవుతాయని కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ తెలిపారు. పరీక్షలకు సంభందించి అన్ని ఏర్పాట్లు పూర్తిచేయడంజరిగిందన్నారు. పరీక్షలకు మొత్తం మొదటిసంవత్సరం 129మంది విధ్యార్దులు పరీక్షలు హాజరౌతుండగా ద్వితీయ సంవత్సరం పరీక్షలకు 140మంది విధ్యార్దులు హాజరుకానున్నారన్నారు. ప్రశాంత వాతావరణంలో జరిగే ఈ పరీక్షలకు పాఠశాల ప్రాంగణంలో ఎవ్వరూ తిరగ రాదన్నారు.

## నేటి నుండి ఇంటర్ పరీక్షలు ఏర్పాటు పూర్తి

**ఉదయగిరి,ఫిబ్రవరి29,ప్రభాతవార్త :**ఉదయగిరిలోని అల్లు రామిరెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మార్చి1 తేది శుక్రవారం నుండి జరిగే ఇంటర్ పబ్లిక్ పరీక్షలకు అన్ని ఏర్పాటు పూర్తి చేసినట్లు పరీక్ష కేంద్ర చీఫ్, డిపార్ట్మెంట్ అధికారి ఎ.రమణ, కమలహాసన్ గురువారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మార్చి1 నుండి మార్చి 18వ తేదీ వరకు ఈ పరీక్షలు జరుగుతాయని తెలిపారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలకు 355మంది, రెండవ సంవత్సరం పరీక్షలకు 330మంది హాజరవుతారని తెలిపారు. విద్యార్థులుపరీక్షలు ప్రశాంతమైన వాతావరణంలో రాసే విధంగా 12గదులను ఏర్పాటు చేశామని, మంచినీటి సౌకర్యం, మరుగుదొడ్ల సదుపాయం కల్పించామని తెలిపారు. పరీక్షల హాజరుకు అరగంట ముందు కేంద్రానికి విద్యార్థులు చేరుకోవాలని, ఆలస్యమైతే తమ భవిష్యత్తును చేతులారా పాడుచేసుకున్నవారు అవుతారని, మాస్ కాపీయింగ్ లాంటివారికి ఎవరూ పాల్పడకుండా కట్టుదిట్టమైన ఏర్పాటు చేశామని తెలిపారు.

## కలికి యానాదిరెడ్డి విగ్రహాన్ని పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే విష్ణు



**కావలి, ఫిబ్రవరి 29 ప్రభాతవార్త :** కావలి మాజీ మంత్రి దివంగత నేత కలికి యానాదిరెడ్డి విగ్రహం కూలి పోయిందన్న వార్త తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే కాటంరెడ్డి విష్ణు వర్ధన్‌రెడ్డి హుటాహుటిన గురువారం కావలికి పరుగులు తీశారు. ఏరియా వైద్యశాలలో భద్రపరిచి వున్న కలికి విగ్రహాన్ని నకసిక పర్యంతం పరిశీలించారు. కలికి శిష్యుడైన విష్ణువర్దన్‌రెడ్డి విగ్రహం కూలిపోవడం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. ఆయన వెంట అనుయాయులు పాల్గొన్నారు.

## అభయాంజనేయస్వామిని దర్శించుకున్న కాకర్ల



**దుత్తలూరు,ఫిబ్రవరి29,ప్రభాతవార్త :**ఉదయగిరి నియోజకవర్గంలోని దుత్తలూరు మండలం నందిపాడు సెంటర్లోగల శ్రీ అభయ ఆంజనేయస్వామి ప్రాణప్రతిష్ట కార్యక్రమంలో ఉదయగిరి నియోజకవర్గ టిడిపి అభ్యర్థి కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ అధినేత కాకర్ల సురేష్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్తలు ఆలయ లాంఛనాలతో ఆయనను ఘనంగా సత్కరించారు. ఆలయ అర్చకులు కాకర్ల సురేష్ గోత్రనామాలతో పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈసందర్భంగా కాకర్ల సురేష్ మాట్లాడుతూ దేవుని దయవల్ల ఉదయగిరి నియోజకవర్గ ప్రజల ఆశీస్సులతో తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు, నారా లోకేష్, అచ్చంనాయుడు ఆశీర్వాదంతో టిడిపి అభ్యర్థిగా తనను ఎన్నుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రజల చూపిన ప్రేమాభిమానాలు, వారి ఆశీర్వాదాలతోనే తాను ఇంతవరకు చేరుకున్నానని, నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ పెద్దలు, నాయకులు ,కార్యకర్తలు, అభిమానులు తనను ఆశీర్వదించాలని తెలుగుదేశం పార్టీ గెలుపుకొరకు ప్రతి ఒక్కరినీ కలుస్తానని తెలిపారు. తెలుగుదేశంపార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని ఒమ్ముచేయకుండా ఉదయగిరినియోజకవర్గ అభివృద్ధి కొరకు తెలుగుదేశం పార్టీ కార్యకర్తల కొరకు, క్యాడర్ కొరకు నిరంతరం పాటుపడతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో దుత్తలూరు మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏపిఎన్‌జీజీఓస్ రాష్ట్రష ఉపాధ్యక్షునిగా బండారుపల్లి వెంకటేశ్వర్లు ఎన్నిక



**నెల్లూరు అర్బన్,ఫిబ్రవరి29,ప్రభాతవార్త :** ఏపీఎన్‌జీజీఓస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ బండి శ్రీనివాసరావు పదవీ విరమణ అవుతున్నందున శ్రీ పొట్టి శ్రీరాములు జిల్లా పక్షాన పదవీ విరమణ సందర్భంగా హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియ జేయడం జరిగింది. అనంతరం ఏర్పడిన ఖాళీ అయిన రాష్ట్ర అధ్యక్ష పోస్టుకు కామ్రేడ్ కె.వి శివారెడ్డి ప్రధాన కార్యదర్శిగా చౌదరి పురుషోత్తమనాయుడు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అనంతరం గత 14సంవత్సరాలుగా నెల్లూరు జిల్లాకు లేనటువంటి రాష్ట్ర ఉపాధ్యక్ష పదవిని నెల్లూరు జిల్లాకు అవకాశం కల్పించి నెల్లూరు జిల్లా నుండి రాష్ట్ర ఉపాధ్యక్ష పదవిని కామ్రేడ్ బండారుపల్లి వెంకటేశ్వర్లు కల్పించినందుకు నెల్లూరు జిల్లా పక్షాన రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులతో పాటు నెల్లూరును సపోర్టు చేసిన కార్యవర్గ సభ్యులకు అదేవిధంగా నెల్లూరు జిల్లాలోని అన్ని తాలూకాల అధ్యక్ష కార్యదర్శుల వారి కార్యవర్గ సభ్యులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## వాలంటీర్లను సత్కరించిన మేకపాటి రాజగోపాల్‌రెడ్డి



**దుత్తలూరు,ఫిబ్రవరి29,ప్రభాతవార్త :** దుత్తలూరు మండలంలోని ఎంపిడివో కార్యాలయంలో ఏర్పాటు చేసిన వాలంటీర్లకు వందనం కార్యక్రమంలో ఉదయగిరి నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి ముఖ్యఅతిధిగాపాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా నిర్మించిన వాలంటీర్ల సేవ వెలకట్టలేనిదని వారు ప్రభుత్వం యొక్క సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకుని వెళ్లే విధానం అపురూపమని, ఈ విధంగా ఉత్తమ సేవలు అందించిన వాలంటీర్లను నగదు పురస్కారాలతో సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో దుత్తలూరు మండల కన్వీనర్ దొంతిరెడ్డి వాసుదేవరెడ్డి, జయసింహారెడ్డి, షేక్.ఆలీభాయ్ తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ పార్టీ సభ్యత్వానికి రాజీనామ చేసిన చేజర్ల



**ఉదయగిరి,ఫిబ్రవరి29,ప్రభాతవార్త :** మండలకేంద్రమైన ఉదయగిరిలో తన నివాసంలో మాజీ ఎంపీపీ చేజర్ల సుబ్బారెడ్డి విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ వైయస్సార్ పార్టీ సభ్యత్వానికి తాను రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. ఇప్పటివరకు పార్టీ కార్యక్రమాల్లో తనకు అండగా నిలిచిన కార్యకర్తలకు, అభిమానులకు ధన్యవాదాలు తెలిపారు. తనవ్యక్తిగత కారణాలచేత పార్టీని వీడుతున్నానని, తనకు దైవసమానులైన పెద్దలు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలోకి వెల్లడం వలన ఆయన అడుగుజాడల్లో నడిచే నేను కూడా పార్టీ మార్పు నిర్ణయం తీసుకున్నానని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. మార్చి2వ తేదీ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నెల్లూరు ఏర్పాటు చేసే కార్యక్రమంలో వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డితోపాటు తానుకూడా టిడిపి పార్టీ సభ్యత్వాన్ని తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉదయగిరిలో ఉపాధ్యాయుల ధర్నా



**ఉదయగిరి,ఫిబ్రవరి29,ప్రభాతవార్త :** ఉదయగిరి మండలంలోని తహశీల్దార్ కార్యాలయ ఆవరణలో ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ కార్మికుల సంఘం తరుపున ఉపాధ్యాయులు ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ఏళ్లతరబడిగా బకాయి ఉన్న తమ సొమ్మును ప్రభుత్వం వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. తమ డిమాండ్లు వెంటనే పరిష్కరించాలని స్థానిక తహశీల్దార్ నెహ్రూబాబుకు మెమో ర్యాండమ్ సమర్పించారు. తమ న్యాయబద్ధమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని, కలెక్టరేట్‌ను ముట్టడిస్తామని వారు ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఓ.శ్రీనివాసరాజు, పెన్షన్ల సంఘం ఉదయగిరి తాలూకా అధ్యక్షులు ఖాదర్‌భాషా, ఉదయగిరి, దుత్తలూరు, వరికుంటపాడు మండల శాఖ అధ్యక్షులు ఓడులేసు, మాధవరాజు, బాలకృష్ణ, ఉదయగిరి, సీతారామపురం, దుత్తలూరు మండలాలకు చెందిన ఉపాధ్యాయులు ఈ ధర్నాలో పాల్గొన్నారు.

## ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు



**నెల్లూరు అర్బన్,ఫిబ్రవరి29,ప్రభాతవార్త :** జిల్లా ప్రజాపరిషత్ కార్యాలయంలో పనిచేస్తున్న శ్రీనివాసులురెడ్డి జూనియర్ సహాయకులు బుధవారం పదవీ విరమణ సందర్భంగా జిల్లా పరిషత్ కార్యాలయం మీటింగ్ హాల్ నందు సాయంత్రం 4గంటలకు సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జడ్పీసీఈవో కె.కన్నామనాయుడు, జెడ్పీ డిప్యూటీ సీఈవో భూపతి చిరంజీవి, యూనియన్ నాయకులు లక్కాకుల పెంచలయ్య, భోగ్యం రమేష్‌బాబు, కొండయ్య సుబ్బారావు, భీమ్‌రెడ్డి జిల్లా పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.

## పోలీస్‌స్టేషన్ వద్ద సిమెంట్ బల్లలు ఏర్పాటు చేసిన డాక్టర్ జాగర్లమూడి

**ఆత్మకూరు,ఫిబ్రవరి29,ప్రభాతవార్త :** ఆత్మకూరు పట్టణంలోని శ్రీవెంకటేశ్వర ప్రజా వైద్యశాల మేనేజింగ్ డైరెక్టర్ జాగర్లమూడి ప్రణీత్ చౌదరి వింజం దొరసానమ్మ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఆత్మకూరు పోలీస్‌స్టేషన్ ప్రాంగణంలో స్టేషన్‌కు వచ్చే వారు కూర్చొనేందుకు వీలుగా ఆరు సిమెంటు బల్లలను అందించారు. ఇటీవల పోలీస్ సిబ్బందికి దుస్తులు అందించే కార్యక్రమంలో వచ్చిన సమయంలో ఇక్కడ పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదు దారులు కూర్చొనేందుకు వీలు లేక ఇబ్బంది పడుతున్న విషయాన్ని సిఐ జి.వేణు , ఎస్ఐ ముత్యాల రావ్‌లు తెలుపగా పోలీస్‌స్టేషన్ ఆవరణలో , పోలీస్ క్వార్టర్స్ లో తన సొంత ఖర్చులతో ఆరు సిమెంటు బల్లలను అందజేశారు. ఈసందర్భంగా సిఐ , ఎస్ఐలు ప్రణీత్ చౌదరిని ఘనంగా సన్మానించారు. అనంతరం బల్లలను రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు. ఈసందర్భంగా సిఐ వేణు మాట్లాడుతూ ఆత్మకూరు పోలీస్‌స్టేషన్‌కు వచ్చే ప్రజల అవసరం కోసం ప్రజల ఇబ్బందిని గమనించి పోలీస్‌స్టేషన్ ఆవరణలో సిమెంట్ బల్లలను ఏర్పాటు చేసిన డాక్టర్ ప్రణీత్‌చౌదరికి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ప్రణీత్‌చౌదరి మాట్లాడుతూ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఎటువంటి సహాయం కావాలన్నా తాను చేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ఈకార్యక్రమంలో సాయి , తోడేటి అశోక్, డాక్టర్ కుమార్, డాక్టర్ సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## కావలిలో కూలిన మాజీ మంత్రి కలికి యానాదిరెడ్డి విగ్రహం !



**కావలి, ఫిబ్రవరి 29 ప్రభాతవార్త :** కావలి మాజీ మంత్రి కలికి తురాయి కలికి యానాదిరెడ్డి కాంస్య విగ్రహం కూలిపోయింది. ఈ వార్త దావాలనంలా వ్యాపించడంతో గురువారం తండోపతండాలుగా కలికి విగ్రహ ప్రాంతానికి జనం పరుగులు తీశారు. కలికి అభిమానుల్లో తీవ్ర ఆందోళన వ్యక్తమైంది.ఎన్నికల సమయంలో కలికి విగ్రహం కూలిపోవడంతో రకరకాల అనుమానాలు కావలిని పట్టిపీడించాయి. ఎట్టకేలకు సిసి పుటేజిల ఆధారంగా అనుమానాలకు తెరపడింది. ఈ సంఘటన వివరాలు ఇలావున్నాయి. గురువారం తెల్లవారుజామున 3 గంటల సమీపంలో కావలి పట్టణ జాతీయ రహదారిపై ఓవర్ బ్రిడ్జి నుంచి లోడ్ లారీ నెల్లూరు వైపు వెళ్తుంది. కలికి విగ్రహం మీదుగా టర్న్ చేయడంతో వైర్లు తగి కలికి విగ్రహం కూలింది. ఉదయగిరి బ్రిడ్జి సెంటర్‌లో ట్రంకురోడ్డులో వున్న కలికి విగ్రహం అక్కడే పడిపోయింది. ఈ విషయం తెలుసుకున్న వన్‌టౌన్, టు టౌన్ సిఐలు, పోలీస్ సిబ్బంది ఆ ప్రాంతానికి తరలివెళ్లారు. విగ్రహం ఎలా కూలిందో అన్న వివరాలు సేకరించారు. విగ్రహం అడుగు భాగాన వున్న ఇనుప రాడ్లు తుప్పుబట్టాయి. లారీ వల్ల వైర్లు విగ్రహానికి తగలడంతో విగ్రహం కూలిపోయిందే తప్ప ఎటువంటి విద్రోహ చర్యలు లేవన్న భావనకు వచ్చారు. సిసి పుటేజిలు వారి భావనకు అద్దంపట్టాయి. దీంతో పోలీసులు ఊపిరిపీల్చుకున్నారు. కలికి విగ్రహం కూలిపోయిందని తెలుసుకోవడంతో కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి, విగ్రహ కమిటీ ఇన్‌చార్జ్ కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డిలు పరిశీలించి విగ్రహ బేస్‌లో రాడ్ తుప్పుపట్టడం వైరు తగిలి కూలిపోయిందన్న భావనకు వచ్చారు.అప్పటికప్పుడు కూలిన విగ్రహాన్ని క్రేన్ సహాయంతో కావలి ఏరియా వైద్యశాల గదిలో భద్రపరిచారు. విగ్రహం చుట్టూ గుడ్డ కప్పి భద్రపరిచారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## నేటి నుండి ఇంటర్ పరీక్షలు

**మనుబోలు, ఫిబ్రవరి 29, ప్రభాతవార్త :** స్థానిక ప్రభుత్వ జూనియర్ కాలేజీలో శుక్రవారం నుండి ఇంటర్ పబ్లిక్ పరీక్షలు నిర్వహించనున్నారు. మార్చి 1 నుంచి ప్రారంభమయ్యే పరీక్షలు 15వ తేదీతో ముగిస్తాయని ప్రిన్సిపాల్ వేణుగోపాల్ తెలిపారు. ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 12గంటల వరకు పరీక్షలు జరుగుతాయని, పరీక్షలు రాసే విద్యార్థులు 8.30గంటల కల్లా పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని చీఫ్ దిలీప్‌కుమార్, డీఓ ప్రసాద్ పర్యవేక్షణలో ఏర్పాట్లు చేశారు. మనుబోలు జూనియర్ కాలేజీకి ఈ ఏడాది మొదటి సారిగా ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రం మంజూరు అయింది. ఇక్కడ ఫస్ట్ ఇయర్ 55మంది, సెకండియర్ 67మంది, మనుబోలు బాలికల హైస్కూల్‌లో బాలికలు 35 మంది, ఇక్కడ సెంటర్లలో పరీక్షలు రాస్తారు. ఇప్పటికే విద్యార్థులకు సంబంధించి హాల్‌టిక్కెట్లు తీసుకున్నారు. పరీక్ష కేంద్రం వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందని ఎస్సై అజయ్‌కుమార్ తెలిపారు.

## వైసిపిని ఆశీర్వదించండి...జగనన్నను ముఖ్యమంత్రిగా చేయండి

**బిట్రగుంట, ఫిబ్రవరి 29 ప్రభాతవార్త :** రాష్ట్రంలో పేద,బడుగు వర్గాల సంక్షేమం కోసం పాటుపడిన వైసిపి ప్రభుత్వాన్ని ప్రజలు మరో సారి ఆశీర్వదించి ముఖ్యమంత్రిగా జగన్మోహన్‌రెడ్డి గెలుపుకు కృషి చేయాలని కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి పిలుపునిచ్చారు. మండల కేంద్రమైన బోగోలులో గురువారం వైసిపి తలపెట్టిన ఆశీర్వాద యాత్రకు ఆయన ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సంక్షేమ పథకాలతో పాటు మ్యానిఫెస్టోలో 99 శాతం అమలు చేసిన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని ఎన్నికలలో ఆశీర్వదించాలని ఆయన కోరారు. నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో ఇంటింటికి వెళ్లి ప్రజలకు వైసిపి అందించిన సంక్షేమ పథకాలు వివరించి వారి ఆశీర్వాదాన్ని పొందేందుకు నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలన్నారు. వైసిపి ప్రభుత్వంపై విపక్షాలు చేస్తున్న దుష్ప్రచారాల్ని ఖండించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వైసిపి కన్వీనర్ మద్దిబోయిన వీరరఘు యాదవ్‌తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, వైసిపి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొండాపురం మండల తెలుగుదేశం పార్టీ సమావేశం



**కొండాపురం, ఫిబ్రవరి 29 ప్రభాతవార్త :** కొండాపురం మండల తెలుగుదేశం పార్టీ సమావేశం మండల టిడిపి అధ్యక్షులు మామిళ్ళపల్లి ఓంకార్ ఆధ్వర్యంలో గురువారం జరిగింది. ఈ సమావేశంలో 19 పంచాయతీల లీడర్లు ఏకవాక్య తీర్మానం చేశారు. గత 12 సంవత్సరాలుగా మాజీ ఎమ్మెల్యే బొల్లినేని వెంకట రామారావు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నడవడం జరిగిందని తెలిపారు. ఉదయగిరి తెలుగుదేశం పార్టీలో ప్రస్తుతం జరుగుతున్న పరిస్థితిపై కొండాపురం మండల టిడిపి నాయకులు కన్వీనర్ మామిళ్ళపల్లి ఓంకార్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో 47 బూత్ కమిటీలు, ఆరు యూనిట్ ఇన్‌చార్జులు, క్లస్టర్ ఇన్‌చార్జ్, 19 గ్రామ పంచాయతీల నాయకులు పాల్గొని ఏకగ్రీవ తీర్మానం చేశారు. మండల పార్టీ కన్వీనర్ మామిళ్ళపల్లి ఓంకార్, క్లస్టర్ ఇన్‌చార్జ్ చెరుకూరి వెంకటాద్రినాయుడు, జిల్లా అధికార ప్రతినిధి యారవ కృష్ణయ్యలు అందరిని సమన్వయం చేసే బాధ్యతను అప్పగించారు. బొల్లినేని వెంకట రామారావు నిర్ణయం వచ్చేంత వరకు మండలంలోని అందరూ వేచిచూడాలని నిర్ణయం తీసుకున్నారు.

## రైల్వే కార్మికుల సమస్యల పరిష్కారం కోసం స్నేహ హస్తం




**బిట్రగుంట, ఫిబ్రవరి 29 ప్రభాతవార్త :** రైల్వే కార్మికుల సమస్యల సత్వర పరిష్కారం జరిగేలా స్నేహ హస్తం ద్వారా సులభతరంగా వుంటుందని విజయవాడ రైల్వే డివిజనల్ సీనియర్ డిపివో కట్టా ఆనంద్ తెలిపారు. డివిజన్ పరిధిలోని బిట్రగుంట క్రూ లాబిన్‌లో స్నేహ హస్తం గ్రీవెన్స్ అదాలత్‌ని గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైల్వే కార్మికులు, పదవీ విరమణ చెందిన ఉద్యోగులు తమ సమస్యల కోసం సమయాన్ని వెచ్చించి డివిజన్ కార్యాలయానికి పరుగులు తీయకుండా స్నేహ హస్తం ద్వారా మొబైల్ యాప్‌లో వారి సమస్యలను పంపితే సత్వరమే పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## నేడు రాపూరు సామాజిక ఆరోగ్య కేంద్రంలో రక్తదాన శిబిరం

**రాపూరు,ఫిబ్రవరి29ప్రభాతవార్త :** మండల కేంద్రమైన రాపూరులోని ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు ఆసుపత్రి ఇన్‌చార్జ్ డాక్టర్ సరస్వతి గురువారం తెలిపారు. రక్తదానం ఎంతో ఉపయోగకరమైనదన్నారు. రక్తదానం చేయడం ద్వారా ప్రమాదంలో వున్న మరోకరి ప్రాణం కాపాడవచ్చున్నారు. రక్తదానం చేయడం వల్ల ఎటువంటిరుగ్మతలు రావన్నారు. ప్రతి ఒక్క యువకుడు ఈ రక్తదాన శిభిరంలో పాల్గొని శుక్రవారం ఉదయం రక్తదానం చేయాలనిఆమె కోరారు.

## పోలియో నివారణకు చిన్నారులకు పోలియో చుక్కలు



**రాపూరు,ఫిబ్రవరి29ప్రభాతవార్త :** పోలియో వ్యాధిని పూర్తిగా రూపుమాపెందుకు చిన్నారులకు పోలియో చుక్కలు వేయాలని ఇందుకుసంబందించి ప్రభుత్వం నిర్ణయించిన మార్చి 3వ తేదిన నిర్వహించే పోలియో చుక్కల కార్యక్రమాన్ని అందరూసమిష్టిగా విజయవంతం చేయాలని రాపూరు యంపీడీఓ గంగయ్య కోరారు. గురువారం రాపూరు మండల సమావేశమందిరంలో జాతియ పోలియో చుక్కల కార్యక్రమంపై అంగన్‌వాడీ కార్యకర్తలకు,ఆరోగ్య కార్యకర్తలకు అవగాహనాసదస్సు నిర్వహించారు. ఈ సమావేశంలో యంపీడీఓ గంగయ్య, యంఇఓ గుండవోలు శ్రీనివాసులు మాట్లాడుతూప్రతి ఒక్కరు చిన్నారులకు తప్పని సరిగా పోలియో చుక్కలను విజయవంతంగా వేయించాలని కోరారు. ఈ సమావేశంలోవేపినాపి ప్రాధమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి డాక్టర్ ప్రమీలా రాజకుమారి, హెల్త్ సూపర్‌వైజర్‌లింగమూర్తి, రాపూరు మండలంలోని అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆరోగ్య కార్యకర్తలు,ఆశాలు పాల్గొన్నారు.అనంతరం ఇందుకుసంబందించిన పోస్టర్‌ను అవిష్కరించారు.

## రైల్వే ఉద్యోగులు పనికి వత్తిడి తగ్గించేందుకు క్రీడలపై ఆసక్తి కనపర్చాలి



**బిట్రగుంట, ఫిబ్రవరి 29 ప్రభాతవార్త :** రైల్వే ఉద్యోగులు పని వత్తిడి తగ్గించుకునేందుకు క్రీడలపై ఆసక్తి కనపర్చాలని విజయవాడ రైల్వే సీనియర్ డిపివో కట్టా ఆనంద్ పేర్కొన్నారు. విజయవాడ రైల్వే డివిజన్‌లోని బిట్రగుంట రైల్వే ఎంప్లాయిస్ బ్రాంచి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎంప్లాయిస్ క్రికెట్ టోర్నమెంట్‌ను ఆయన ప్రారంభించారు. బిట్రగుంట రైల్వే ఫుట్‌బాల్ గ్రౌండ్‌లో జరిగిన క్రికెట్ టోర్నమెంట్‌కు డిపివో కట్టా ఆనంద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధి నిర్వహణలో ఉద్యోగులు మానసిక వత్తిడి తగ్గించుకునేందుకు క్రీడలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. రైల్వే ఉద్యోగులకు క్రికెట్ పోటీలు నిర్వహించేందుకు ముందుకు వచ్చిన ఎంప్లాయిస్ సంఘ్ యూనియన్‌ను ఆయన ప్రశంసించారు. డివిజనల్ రైల్వే ఎంప్లాయిస్ సంఘ్ కార్యదర్శి ఆమంచి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తమ సంఘ్ ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలు రైల్వే ఉద్యోగులను ఉత్తేజపరుస్తున్నట్లు తెలిపారు. బిట్రగుంట బ్రాంచ్ కార్యవర్గం క్రికెట్ పోటీలను నిర్వహించడమే కాకుండా డివిజన్‌లోని ఉద్యోగులందరిని భాగస్వామ్యం చేయడం ఎంతైనా అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ అధ్యక్ష, కార్యదర్శులు పి.గోవిందరాజులు, పి.రాజశేఖర్‌లు పాల్గొన్నారు.

## సాగునీరు విడుదల పరిశీలన



**మనుబోలు, ఫిబ్రవరి 29, ప్రభాతవార్త :** మండలంలోని జట్లకొండూరు పంచాయతీ పరిధిలోని వివిధ చెరువులను గురువారం ఇరిగేషన్ డీఈ గురజాల పరిశీలించారు. ఆ గ్రామ ఉప సర్పంచ్ ఆవుల తులసీరామ్ విజ్ఞప్తి మేరకు రాష్ట్ర మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఆదేశాల మేరకు ఇక్కడ కోనేటమ్మ, నిడిగుంట, కొండూరమ్మ, పెట్లగుంట, పాకాల, కుడితిపల్లి ఆరు చెరువులకు సాగునీరు ఎలా ప్రవహిస్తున్నాయని రైతులతో కలిసి డీఈ పరిశీలించారు. గత ప్రభుత్వంలో నీటి కోసం చిట్టచివరి ఆయకట్టు ఆయన జట్లకొండూరుకు సాగునీరు రావడం చాలా కష్టంగా ఉండేది. ఈ నేపథ్యంలో మంత్రి కృషి వల్ల సాగునీరు సాఫీగా వస్తున్నాయని ఉప సర్పంచ్ ఆవుల తులసీరామ్ యాదవ్ మంత్రికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఏఈ వెంకటరమణయ్య, రైతులు పల్లంరెడ్డి రాజారెడ్డి, వార్డు మెంబరు బండిపూడి సురేష్, సచివాలయ కన్వీనర్ ఆవుల జగదీష్ యాదవ్, రామచంద్రారెడ్డి, వెంకటేశ్వర్లు, కిరణ్, నాగరాజు, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ వీఎంలపై ప్రజల్లో అవగాహన



**కోవూరు,ఫిబ్రవరి29 ప్రభాతవార్త :** రానున్న సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి ఈవీఎంలపై ప్రతి ఒక్కరూ పూర్తిస్థాయిలో అవగాహన చేసుకోవాల్సిన అవసరం ఉందని ఈవీఎం డెమానిస్ట్రేషన్ ప్రత్యేకాధికారి ఎంఈవో అంకయ్య తెలిపారు. కోవూరు నియోజకవర్గ పరిధిలోని పలు ప్రాంతాల్లో అవగాహన కల్పించే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క ఓటర్ రానున్న ఎన్నికలకు సంబంధించి ఈవీఎం మిషన్ ద్వారా ఓటు ఎలా వేయాలో పూర్తిస్థాయిలో అవగాహన చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా పలువురు ఓటర్లకు ఈవీఎంల ద్వారా ఓటు ఎలా వేయాలో ప్రయోగాత్మకంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్వీప్ నోడల్ ఆఫీసర్ ఎంఈవో టి. వెంకటరత్నం, అసిస్టెంట్ నోడల్ ఆఫీసర్ రవిశంకర్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

## సాంప్రదాయబద్ధంగా అభిషేక పూజలు



**కోవూరు,ఫిబ్రవరి29 ప్రభాతవార్త :** కోవూరులోని జాతీయ రహదారిలో వెలసి ఉన్న షిరిడీ సాయి మందిరంలో మాఘమాసం సందర్భంగా ప్రాత:కాలమునే స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు జగదీష్ స్వామి ఆధ్వర్యంలో అభిషేక పూజలను సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి పూలంగి సేవ,. పల్లకి సేవ కార్యక్రమాలను కనునలపండువగా చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక చైర్మన్ పచ్చిపాల సుజాత, ధర్మకర్తలు పచ్చిపాల రాధాకృష్ణారెడ్డి, పచ్చిపాల మల్లికార్జున్‌రెడ్డి, భక్తులు ఉన్నారు.

## జగనన్న పాలనలో అన్ని వర్గాలు అభ్యున్నతి



**వరికుంటపాడు,ఫిబ్రవరి29,ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తన పాలనలో అన్ని వర్గాల అభ్యున్నతికి కృషిచేశారని వైకాపాఉదయగరి నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాలరెడ్డి అన్నారు.గురువారం మండలంలోని తూర్పు రొంపిదొడ్ల,దక్కనూరు గ్రామాల్లోల్లో పార్టీ జిల్లా మహిళా కార్యదర్శి బత్తిన కొండమ్మ దక్కనూరు సర్పంచ్ ఉండేల సుబ్బారెడ్డి ఆద్వర్యంలో విజయసంకల్ప యాత్రను నిర్వహించారు.ఈసందర్బంగ మహిళలు కార్యకర్తలు నాయకులు మేకపాటికి పూలవర్షంతో ఘన స్వాగతం పలికారు.ఈసందర్బంగ ఆయన మాట్లాడుతునియోజకవర్గంలో తమ కుటుంభం విద్యా,వైద్యానికి ప్రాధాన్యత ఇస్తూ అభివృద్ధి చేశారన్నారు.ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి రాజకీయ ఆర్ధిక,సామాజిక రంగాలలో బడుగు బలహీన వార్గలకు తగిన ప్రాధాన్యతనిచ్చి పదవులను కట్టబెట్టారన్నారు.సంక్షేమ మంటేనే వైఎస్ఆర్ కుటుంభమని ఆంద్రరాష్ట్రంలోవున్న ప్రతి పేదవానికి కులమతాలకు అతీతంగ సంక్షేమ పదకాలను అందజేశారన్నారు.రానున్న ఎన్నికల్లో తిరిగి సిఎంగ జగన్‌మోహన్‌రెడ్డిని చేసుకుంటేనే ఈసంక్షేమ పదకాలు కొనసాగుతాయని తెలిపారు.ఈకార్యక్రమంలో మాజీ ఎఎంసి చైర్మన్ ఆలీఅహామద్‌మండలపార్టీ కన్వీనర్ మందలపు తిరుపతినాయుడు,సొసైటి అధ్యక్షుడు గుంటుపల్లి రామాంజనేయులు,కోఆప్షన్‌సభ్యులు షేక్ జిలానీభాష,నేతలు పెండ్యాల తిరుపతయ్య,అనంతయ్య,మధుసూదన్‌రావు,మాగంటి శ్రీనివాసులు, చెన్నారాయుడు, దాసరి ఎర్రావోబయ్య,బాదం నారాయణరెడ్డి పోలుబోయిన మల్లికార్జునయాదవ్,తదితరులు పాల్గొన్నారు.

## చేజర్ల పరామర్శలు



**కోవూరు,ఫిబ్రవరి29 ప్రభాతవార్త :** కోవూరు పట్టణంలోని కోనమ్మతోటలో నివాసం ఉంటున్న విశ్రాంత ఉద్యోగి ఎం. నారాయణ , ధర్మపత్ని సులోచనమ్మ ఇటీవల మృతిచెందారు. ఈ మేరకు గురువారం వారి కుటుంబ సభ్యులను టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లురెడ్డి పరామర్శించి తన సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు విజయ్, యశ్వంత్, వెంకటేష్, తదితరులు ఉన్నారు.

## నిరూపయోగంగా మారిన ఉలవపాడు బస్‌స్టేషన్



**ఉలవపాడు, ఫిబ్రవరి 29, ప్రభాతవార్త :** ఉలవపాడు మండల బస్‌స్టేషన్ ప్రస్తుతం నిరూపయోగంగా మారిందని ఉలవపాడు మండల జనసేన నాయకులు కేసారపు లక్ష్మణ్ తీవ్రంగా మండిపడ్డారు. ఏళ్ళ తరబడి నిర్మితమైన ఉలవపాడు బస్ స్టేషన్ ప్రయాణీకులకు ఎంతో ఆసరాగా ఉందని, ఈ బస్ స్టేషన్‌లో మొదట్లో ప్రయాణికులకు అవసరమైన టాయ్‌లెట్స్ కూడా సక్రమ నిర్వహన జరిగేది. ఎండకు వానకు ప్రయాణీకులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఉండేది. ప్రస్తుతం ఈ బస్ స్టేషన్ నిరూపయోగంగా మారడంతో ఎండకు వానకు ఎక్కడ తలదాచుకోవాలో దిక్కుతోచని పరిస్థితిలో ప్రయాణికులు ఉన్నారు. ప్రస్తుత ఈ బస్ స్టేషన్ నిరూపయోగంగా మారడంతో మందుబాబులకు అనేక అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారింది. కొత్త బస్టాండ్ కానీ అభివృద్ధి కార్యక్రమాలు కాని చేయలేని ఈ వైకాపా ప్రభుత్వం ఉన్న బస్ స్టేషన్‌ను కనీస మౌలిక వసతులతో నిర్వహణ చేయలేకపోవడం జగన్ రెడ్డి పాలనలో డొల్లతనం బయటపడిందని ఉలవపాడు మండల జనసేన నాయకులు షేక్ మహబూబ్ భాషా అన్నారు. వైకాపా పెద్దలకు రాబోయే ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని ఉలవపాడు మండల జనసేన నాయకులు సూచించారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు అయ్యప్ప, సురేష్, హిమ సాగర్, అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

## బాల్యవివాహాలను అరికట్టాలి

**మర్రిపాడు,ఫిబ్రవరి29,ప్రభాతవార్త :** బాల్యవివాహాలను మహిళలంతా ఏకమై అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని ఐసిడిఎస్ సిడిపిఒ పద్మజకుమారి పేర్కొన్నారు. గురువారం వింజమూరులోని జబికెఆర్ ఎస్టీకాలనీలో సిడిపిఒ పద్మజకుమారి ఆధ్వర్యంలో భేటి బచావో–భేటి పడావో కార్యక్రమంలో భాగంగా కళాజాత నిర్వహించారు. కళాజాతలో బాల్యవివాహల వలన కలిగే అనర్థాలను , గర్భిణీ స్త్రీలు తీసుకోవాల్సిన జాగ్రత్తలను, గుడ్‌టచ్, బ్యాడ్ టచ్, బాలల హక్కులు గురించి పాటలు, బుర్రకథల ద్వారా తెలియజేస్తూ ప్రజలను ఉత్సాహపరచి అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ పుట్టిన ప్రతి బిడ్డను చదివించాలని, వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలన్నారు. ఐసిడిఎస్ ద్వారా గర్భవతులకు, బాలింతలకు, చిన్నారులకు ఏఏ పథకాలు అందిస్తున్నారో అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో సూపర్‌వైజర్ సుజాత, మహిళాపోలీస్ అశ్విని, కళాజాత బృందం ఎస్.చిరంజీవి, రవితేజ, శారద, వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## డిజిటల్ తుంగలో..వేలాదికోట్లు ఇంట్లో



**నెల్లూరు ఫిబ్రవరి 29, ప్రభాతవార్త–వైద్యం :** దేశవ్యాప్తంగా నగదు లావాదేవీలు డిజిటల్ ద్వారా జరుపుతుంటే, ఈ రాష్ట్రంలో మాత్రం మద్యం దుకాణాల్లో డిజిటల్ లావాదేవీలని తుంగలో తొక్కి నగదు లావాదేవీలు చేస్తూ జగన్‌మోహన్‌రెడ్డి వేలాదికోట్ల రూపాయలని ఇంట్లో భద్రపరుచుకుంటున్నాడని భారతీయ జనతాపార్టీ రాష్ట్రమోర్చాల ఇన్‌చార్జ్ పుట్టేటి సురేంద్రరెడ్డి, నమామిగంగే రాష్ట్ర ప్రముఖ్ మిడతల రమేష్‌లు విమర్శించారు. గురువారం నగరంలోని మూలాపేట, రావిచెట్టుసెంటర్ తదితర ప్రాంతాల్లో ప్రజాపోరుయాత్ర కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో ఇప్పటివరకు ప్రభుత్వం నడిచిందంటే అదిఒక్క మద్యంతోనే అని అన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి రాజకీయకాలం ఒక కొవ్వొత్తిలా కరిగిపోయి, ఆయన పార్టీ ఆరిపోయే దశకు చేరుకుందన్నారు. రాష్ట్రంలోని ప్రతి కుటుంబంపై లక్షపైచిలుకు అప్పుభారాన్ని మోపిన ఘనుడు జగన్ అని వారు ఆరోపించారు. బారాషాహిద్‌దర్గాని జాతీయ పండుగగా కేంద్రం గుర్తించిందని వారు గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో నరేష్‌యాదవ్, దాసరి రాజేంద్రప్రసాద్‌గౌడ్, పోట్లూరు శ్రీనివాసులు, కుడుముల గిరికుమార్‌గౌడ్, హర్షవర్ధన్, సుమన్‌ప్రజాపతి, మారం కృష్ణ, గుత్తా అశోక్‌నాయుడు, రాధాకృష్ణారెడ్డి, నవీన్‌కుమార్, జయచంద్ర, నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

## తీర ప్రాంతంలో ఎమ్మెల్యే సుడిగాలి పర్యటన

బిట్రగుంట, ఫిబ్రవరి 29 ప్రభాతవార్త బోగోలు మండలంలోని తీర ప్రాంతాలైన కొత్తబంగారుపాళెం, తాటిచెట్లపాళెం తదితర తీర ప్రాంత గ్రామాలలో గురువారం కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి సుడిగాలి పర్యటన నిర్వహించారు. కొత్తబంగారుపాళెం గ్రామంలో మృతి చెందిన మత్స్యకారుడు వాయిల బాలాజీ మృతదేహానికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అలాగే తాటిచెట్లపాలెం గ్రామంలో మత్స్యకారుడు చిన్నంగారి పెద్దసుబ్బయ్య ఉత్తర క్రియలలో ఆయన పాల్గొన్నారు. మత్స్యకారులతో సమావేశం నిర్వహించి వారి సమస్యలు అడిగి తెలు సుకున్నారు. ఆయన వెంట వైసిపి కన్వీనర్ మద్దిబోయిన వీరరఘుయాదవ్, మత్స్యకార గ్రామకాపులు పాల్గొన్నారు.

## మహాలక్ష్మీ విగ్రహ ప్రతిష్ఠ

తోటపల్లిగూడూరు, ఫిబ్రవరి 29, ప్రభాతవార్త మండలంలోని విలుకానిపల్లి గ్రామ పంచాయతీలోని లక్ష్మీపురం గిరిజన కాలనీలో గురువారం దివంగత వల్లభనేని సుబ్బ నరసయ్య కుటుంబీకులు వల్లభనేని దామోదర్‌నాయుడు ఆధ్వర్యంలో శ్రీ మహాలక్ష్మమ్మ విగ్రహ ప్రతిష్ఠ జరిగింది. దీంతో పాటు కాట్రగడ్డ రాజేంద్రప్రసాద్ విజయలక్ష్మీ ఆధ్వర్యంలో శ్రీ అభయాంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠ వారి కుటుంబీకులు, బంధు మిత్రులు, శ్రేయోభిలాషులు ఆధ్వర్యంలో నెల్లూరు శ్రీరామ శబరీ క్షేత్ర అర్చక ప్రముఖులు నరేష్ ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ మహాలక్ష్మమ్మ, అభయాంజ నేయ స్వామి వార్లను దర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా వల్లభనేని పార్థసారది మాట్లాడుతూ తన తండ్రి ఈ ప్రాంతంలో ఆంజనేయస్వామి విగ్రహం పెట్టాలన్న వారి కోర్కెను నెరవేర్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉభయుల కుటుంబీకులు దంపూరు రాజయ్య, ప్రమీలమ్మ, లీలావతమ్మ, శకుంతలమ్మ, గుడ్లూరు వెంకయ్య నాయుడు, గుడ్లూరు శ్రీధర్ మోహన్ నాయుడు, రంగినేని కిరణ్, గుడ్లూరు రవిచంద్ర, చావా రమేష్, పచ్చా హరినాయుడు, సొరకత్తి శ్రీనివాసులు, త్రోవగుంట శివయ్య, రావూరు సుధీర్‌రెడ్డి, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## పోలిరెడ్డిపల్లి ఉన్నతపాఠశాలను సందర్శించిన డిప్యూటీ డిఇఒ

మర్రిపాడు,ఫిబ్రవరి29,ప్రభాతవార్త : మర్రిపాడు మండలం పోలిరెడ్డిపల్లి ఉన్నతపాఠశాలను జిల్లా ఉప విద్యాశాఖాధికారి రఘురామయ్య గురువారం సందర్శించారు. ఈసందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన కాంప్లెక్స్ స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ ను ప్రారంభించారు. అందులోప్రదర్శించిన ప్రాజెక్టులను పరిశీలించి విద్యార్థులను అభినందించారు. ఉత్తమ ప్రాజెక్టులను ఎంపిక చేసి వారికి ప్రశంసాపత్రాలు అందజేశారు. అనంతరం పాఠశాలలో జరుగుతున్న నాడు-నేడు పనులను పరిశీలించారు. మధ్యాహ్న భోజన అమలు తీరును పరిశీలించి తగు సూచనలు సలహాలు అందజేశారు. కష్టపడి చదివి మంచి మార్కులు సాధించాలని 10వ తరగతి విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. పాఠశాలలోని పలు రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో మర్రిపాడు మండల విద్యాశాఖాధికారి-2 ధనలక్ష్మి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు హరికృష్ణ, గ్రామ సర్పంచ్‌నర్సింహారావ్, పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మెన్ నాగేశ్వరరావ్, గ్రామ పెద్దలు ఓబులురెడ్డి, బిటిఎ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేష్, ఉపాధ్యాయులు ఉమామహేశ్వరరావ్, తిరుపతయ్య, పఠాన్‌ఖాన్, విజయ్‌కుమార్, బాబు , జయరామయ్య, ఖదరున్నీసా, సుజాత, సిఎంఆర్‌జి నాగేశ్వరరావ్, కాంప్లెక్స్ పరిధిలోని అన్ని పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## టేబుల్ క్యాలెండర్లను అందించిన మాతంగి




నెల్లూరు ఫిబ్రవరి 29, ప్రభాతవార్త-వైద్యం టీడీపీ రాష్ట్ర ప్రజల అభ్యున్నతికోసం చంద్రబాబు ప్రవేశపెట్టిన సూపర్‌సిక్స్ పథకాల క్యాలెండర్లను గురువారం 25వ డివిజనులో చంద్రబాబు ఆదేశాల మేరకు, రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి సూచనల మేరకు టీడీపీ బూత్ కన్వీనర్లకు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ అధికార ప్రతినిది మాతంగి కృష్ణ అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్ళాలని బూత్ కన్వీనర్లకి సూచించాడు. గతంలో టీడీపీ చేసిన అభివృద్ధి, సంక్షేమాలు గురించి ప్రజలకు వివరించడమే కాకుండా, ఈ ఐదేళ్ళ వైసీపీపాలనలో ఆపార్టీ చేసిన అరాచకాలను సైతం ప్రజలకు వివరించాలన్నాడు. ఈ ప్రచారమే రానున్న ఎన్నికల్లో టీడీపీ గెలుపుకు బాటని మాతంగి కృష్ణతెలిపాడు. ఈ కార్యక్రమంలో ఆ డివిజన్ బూత్ కన్వీనర్లు, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## క్రీడాకారులను అణగత్రొక్కుతున్న శాడిస్ట్ జగన్



నెల్లూరు ఫిబ్రవరి 29, ప్రభాతవార్త-వైద్యం క్రీడాకారులని సైతం క్రీడల్లో ఎదగనియ్యకుండా యువక్రీడాకారులని అణగతొక్కుతూ, అందులో కూడా రాజకీయాలు చేస్తూ క్రీడాకారుల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీస్తున్న ఘనుడు శాడిస్ట్ జగన్ అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి ధ్వజమెత్తాడు. గురువారం నగరంలోని టీడీపీ జిల్లా కేంద్ర కార్యాలయంలో శ్రీనివాసులురెడ్డి విలేఖరుల సమావేశం నిర్వహించాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రికెట్‌లో హనుమవిహారి అనే యువ క్రీడాకారుడు వైసీపీ చెందిన నేత కుమారుడిని ఏదో అన్నాడని, క్రికెట్ టీం నుంచి తొలగించడం దారుణమన్నాడు. విహారిది ఏమి తప్పులేదని చెప్పినా కూడా క్రికెట్ టీం నుంచి తొలగించడం చూస్తుంటే క్రీడలను వైసీపీ పార్టీ భ్రష్టుపట్టిస్తుందనడంలో ఎంతమాత్రం అతిశయోక్తి లేదన్నాడు. హనుమవిహారి ట్విట్టర్‌లో ఇకపై తాను ఆంధ్రప్రదేశ్ నుంచి ఎట్టి పరిస్థితుల్లో క్రీడల్లో పాల్గొనబోనని తెలియచేయడం ఇంతకంటే బాధాకరమైన విషయం మరొకటి లేదని ఆయన ఆవేదన వ్యక్తంచేశాడు. విహారిని రంజీ కెప్టెన్సీ నుంచి తొలగించే కుట్ర చేశారని మండిపడ్డాడు. ఎంతో ప్రతిభ కనపరుస్తున్న హనుమ వైసీపీ నేతల రాజకీయానికి బలైయ్యా డన్నాడు. సొంత రాష్ట్రాన్ని వదిలి పక్కరాష్ట్రాలకు వెళ్ళాల్సిన ధౌర్భాగ్యం ఏర్పడడం ఇబ్బందికరమని కోటంరెడ్డి వివరించాడు. క్రీడల్లో రాజారెడ్డి రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారని విమర్శించాడు. క్రీడల్ని క్రీడలుగానే చూడాలనే కనీస పరిజ్ఞానం కూడా లేని జగన్ సీఎం కావడం మనంచేసుకున్న ధౌర్భాగ్యమన్నాడు. రాష్ట్రానికి వస్తున్న పరిశ్రమలనే కాకుండా, ప్రతిభ కలిగిన క్రీడాకారులను కూడా ఇతర రాష్ట్రాలకు తరలివెళ్ళేలా చేస్తున్నాడని ఆయన ఆరోపించాడు. మంత్రి రోజా తక్షణమే విహారికి క్షమాపణ చెప్పాలని శ్రీనివాసులురెడ్డి డిమాండ్ చేశాడు. ఈ సమావేశంలో పిట్టి సత్యనాగేశ్వరరావు, జిల్లా అధికార ప్రతినిధి కువ్వారపు బాలాజీ, కప్పిర శ్రీనివాసులు, మొయినుద్దీన్, పుట్ట అజయ్‌రెడ్డి, తంబీ సుజన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వేమిరెడ్డి ప్రశాంతిని కలిసిన ముదివర్తి గ్రామస్తులు



నెల్లూరు రూరల్, ఫిబ్రవరి 29, ప్రభాతవార్త విడవలూరు మండలం ముదివర్తి గ్రామానికి చెందిన దాదాపు 200 మంది గ్రామస్తులు వేమిరెడ్డి ప్రశాంతిని మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు. తామంతా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి వెంటే నడుస్తామని స్పష్టం చేశారు. దీంతో ప్రశాంతిరెడ్డి వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముదివర్తి మహిళలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో రావడంతో వేమిరెడ్డి నివాసంలో సందడి నెలకొంది.

## వీపీఆర్‌కు మద్దతుగా కనుమూరు హరిశ్చంద్రారెడ్డి

నెల్లూరు రూరల్, ఫిబ్రవరి 29, ప్రభాతవార్త గూడూరుకు చెందిన ముఖ్య నాయకులు, సంఘ సేవకులు కనుమూరు హరిశ్చంద్రారెడ్డి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని నెల్లూరులోని ఆయన నివాసంలో కలిసి శాలువాతో సత్కరించి మద్దతు తెలియజేశారు.



## మున్సిపల్ సాధారణ సమావేశం



బుచ్చి ఫిబ్రవరి 29 ప్రభాతవార్త బుచ్చిరెడ్డిపాళెం నగర పంచాయితీ కార్యాలయంలో ని కౌన్సిల్‌హాల్‌లో సాధారణ సమావేశం నిర్వహించారు. ఈకార్యక్రమం మున్సిఫల్ చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతు ఈ సాధారణ సమావేశంలో మొత్తం 22 అజెండాలను ప్రవేశపెట్టడం జరిగిందని చెప్పారు. ఈ 22 అజెండాలను కౌన్సిలర్లు,కో ఆప్షన్ సభ్యులు అమోదించడం జరిగిందని అన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ రమణబాబు, కౌన్సిలర్లు,కో ఆప్షన్ సభ్యులు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## పేదలందరికీ ఇళ్ళ స్థలాలు పంపిణీ జగనన్న లక్ష్యం



వింజమూరు ,ఫిబ్రవరి29,ప్రభాతవార్త : రాష్ట్రంలో ఇంటి నివేశన స్థలాలు లేని పేదలందరికీ ఇంటి నివేశన స్థలాలు అందించాలన్నదే జగనన్న లక్ష్యమని వైఎస్ఆర్‌సిపి ఉదయగిరి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మేకపాటి రాజగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం వింజమూరులోని ఎస్‌వి కన్వెన్షన్ హాల్లో పేదలందరికీ ఇళ్ళస్థలాలు, భూపంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మేకపాటి రాజగోపాల్‌రెడ్డి , ఆత్మకూరు ఆర్‌డిఒ మధులతలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నవరత్నాల్లో భాగంగా పేదలందరికీ అర్హులైన వారికి ఇళ్ళస్థలాల పట్టాలను మంజూరు చేయడంతోపాటు రిజిస్ట్రేషన్ కూడా చేసి పూర్తి హక్కులను అందించారన్నారు. ఉదయగిరి నియోజకవర్గంలో సుమారు 4603మందికి ఈ ప్రభుత్వం ఇంటి స్థలాలను పంపిణీ చేసిందన్నారు. ఇంకా అర్హులైన వారు ఉంటే దరఖాస్తు చేసుకుంటే ఇంటినివేశన స్థలాలు పంపిణీ చేస్తారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా జగనో మ్నరెడ్డి బాధ్యతలు చేపట్టినప్పటి నుండి ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ప్రజా ప్రభుత్వంగా పేరుగాంచిందన్నారు. రానున్న ఎన్నికల దృష్ట్యా తాము అధికారంలోకి వస్తే తాము ప్రజలందరికీ నెరవేరని హామీలు ఇచ్చి నెరవేరుస్తామంటూ ప్రగల్భాలు పలుకుతూ మరలా ప్రజలనుమరోసారి మోసం చేసేందుకు వస్తారని ఓటర్లందరూ జాగ్రత్తగా మెలిగి మళ్ళీ జగనన్న ప్రభుత్వాన్ని అధికారంలోకి తెచ్చుకోవాలన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే మరింత మెరుగ్గా పాలన అందిస్తారని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ రేవనూరు శ్రీనివాసులురెడ్డి , మండల ఉపాధ్యక్షుడు ఆనంగి రమణయ్య, ఎంపిటిసి సభ్యులు పల్లాల కొండారెడ్డి, మాజీ కోఆప్షన్ మెంబర్ తాటిచెట్ల కాలేషా, సొసైటీ చైర్మెన్ మలిరెడ్డి విజయకుమార్‌రెడ్డి , సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ మద్దూరు లక్ష్మీప్రసాద్‌రెడ్డి, సర్పంచ్ నల్లగొండ్ల సృజన, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులురెడ్డి, నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాల వైసిపి ముఖ్యనేతలు , ఎంపిటిసి సభ్యులు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

## ఉయగిరిలో పోటీచేస్తా ; చంద్రబాబునాయుణ్ణి కలుస్తా



కలిగిరి, పిబ్రవరి29,ప్రభాతవార్త; ఎవరెన్నికుతంత్రాలు చేసినా,తానుమాత్రం ఉదయగిరిని వదిలేదిలేదని, చంద్రబాబును కలిసి వచ్చి ఉదయగిరిలో పోటీచేస్తానని తెలుగుదేశంపార్టీ మాజీ యంఎల్‌ఏ బొల్లినేని వెంకట రామారావు తెలిపారు.తెలుగుదేశంపార్టీ ఉదయగిరి టిడిపిటికెట్ యన్నారై కాకర్ల సురేష్‌కి పార్టీ ప్రకటించడంతో బొల్లినేని వెంకట రామారావు 5రోజుల అనంతరం నియోజకవర్గస్థాయి ఆత్మీయ సమావేశం గురువారం కలిగిరి టిడిపి కార్యాలయంలో నిర్వహించారు. ఈసమావేశానికి 8మండలాలకు చెందిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అబిమానులు పెద్దఎత్తున హాజరైనారు.ఈసందర్భంగా కార్యకర్తలు బొల్లినేనికి టడిపి టికెట్ ఇవ్వనందుకు మూకుమ్మడి రాజీనామాలు చేస్తామని కొందరు. బొల్లినేనికి టికెట్ ఇవ్వకపోతే అవతలి వ్యక్తిని ఓడిస్తామని కొందరు,బొల్లినేని పిలుపు ఇస్తే అవతల ఆవ్యక్తిని ఎన్నికల్లోతిరగనీయమంటూ శపదాలు చేశారు.మరికొందరు బావోద్యానికి గురైనారు.అనంతరం బొల్లినేని మాట్లాడుతూ 14సంవత్సరాలు ఉదయగిరికి ఎంతో అబివృద్దిచేశాననిఓడినా గెలిసినా ఉదయగిరినే కనిపెట్టుకొని ఉన్నానని పార్టీ గెలుస్తుందనే సమయంలో ,తన కష్టం పలిస్తుదన్న తరుణంలో ఎవరో బ్రోకర్లు చెప్పిన మాటలు నమ్మిఓడిపోయేవారికి టికట్ ఇవ్వడంచంద్రబాబునాయుడుకు సమంజసంగాలేదన్నారు.2012లో రాజకీయాలు తెలియని సమంలో తనను ఉదయగిరినుండి మద్యంతర ఎన్నికల్లో ఓడిపోతానని తెలిసినా బాబు పోటీచేయమంటే చేశానని, అనంతరం వచ్చిన ఎన్నికల్లో తమవారిని గెలిపించుకునేందుకు ఎంతో కర్చు పెట్టుకున్నానన్నారు.2014, 2019 ఎన్నికల్లో తాను పోటీ చేయనన్నా బాబుగారి ఆదేశాల మేరకు ఎదురు చెప్పకుండా పోటీచేశానని తాను ఎంఎల్‌ఏగా వెనుకబడిన ఉదయగిరిని ఎంతో అభివృద్ధి చేశానన్నారు.పార్టీకోసంకూడా ఎంతోకష్టపడ్డా నన్నారు. ఇంతజేసి పార్టీ ఇచ్చిన ప్రతికార్యక్రమం చిత్తసుద్దితో పనిశాననిఈతరుణంలో తనకు సీటుఇవ్వకుండా బాబుగారైనా ఒక్కమాటైనా చెప్పకుండా అన్యాయంచేశారంటూ బావోద్యానికి గురైనారు.ఇప్పటికైనా పార్టీనాయకత్వం, చంద్రబాబునాయుడు మనసు మార్చుకొని తనకు అవకాశం కల్పించాలని రామారావు ఆశాబావం వ్యక్తం చేశారు.

**ఉదయగిరి నియోజకవర్గాన్ని అబివృద్ధి చేసిందినేనే;** ఎంతో వెనుకబడిన ప్రాంతమైన ఉదయగిరి నియోజకవర్గాన్నా ఎంతో అబివృద్ధి చేశానని మరలా ఎన్నికల్లో గెలిసి మరింత అభివృద్ధి చేయాలనే సంకల్పంతో ఉండగా తనకు పార్టీ అన్యాయం చేసిందని రామారావు ఆవేదన వ్యక్తం చేశారు.తాను ఎంఎల్‌ఏగా ఉండగా కేంద్రపరిదిలోని కామదేనువు ప్రాజెక్టు వింజమురు,ఉదయగిరి ప్రభుత్వ 100పడకల ఆస్పత్రులను మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు ఆశీస్సులతో సాదించుకు వచ్చానన్నారు.కేంద్రమంత్రి నితిన్ గట్కరే గారిని ఒప్పించి రెండు నేషనల్ హైవే రోడ్లను తీసుకు రావడంజరిగిందన్నారు .చంద్రబాబు నాయుడుగార్ని ఒప్పించి సోశిల ఉత్తరకాల్వ,కావలి కాల్వ ఆదునీకరణ వేలకోట్ల రూపాయలతో అభివృద్ధి చేసి రైతులను ఆదుకోవడం జరిగిందన్నారు.నియోజకవర్గంలో ఎక్కడా లేని విదంగా ఫైబర్ చెక్‌డ్యాములు నిర్మించినీటి సమస్య తీర్చడం జరిగిందన్నారు.ఉదయగిరి నియోజకవర్గంలో 13కరెంట్ సబ్‌ష్టేషన్లు ఉంటే 7సబ్‌ష్టేషన్లు తాను తీసుకురావడం జరిగిందన్నారు.ఇంతఅభివృద్దిచేసిన తనకు ఒక్క మాట చెప్పకుండా తనకు టికట్ ఇవ్వకుండా అన్యాయం చేయడం దుర్మార్గమన్నారు.అందుకే ఆఖరి ప్రయత్నంగా చంద్రబాబును కలుస్తానన్నారు.మార్చి 2న నెల్లూరుకు చంద్రబాబువస్తారని అక్కడ బాబును కలిసిన తరువాత తన కార్యాచరణను ప్రకటిస్తానన్నారు. అంతవరకు కార్యకర్తలు,అబిమానులు సంయమనం పాటించాలన్నారు. ఎవరిని అడిగి అవతలవ్యక్తికి టికెట్ ఇచ్చారు;2012నుండి తాను పార్టీకోసం పనిచేశానని మూడుసార్లు ఉదయగిరినుండి పోటీచేసి ఎంతో కర్చు పెట్టుకున్నానన్నారు.ఎంఎల్‌ఏగా ఎంతో అభివృద్దిచేస్తే దొంగరి పోర్టులు ఇస్తే తనకు తెలియకుండాఅవతలివ్యక్తి టికెట్ ఎలా ఇస్తారన్నారు. చంద్రబాబునాయుడంటే తనకు ప్రాణమన్నారు.రాజకీయాల్లో తనకు తగిన గౌరవం కావాలన్నారు. 14సంవత్సరాలు పార్టీకోసం తానుపని చేశానన్నారు.ఉదయగిరి లో ఇతరులకు టికెట్ ఇచ్చే టప్పుడుతనకుకానీ,ఉదయగిరి నాయకులుకు కానీచెప్పకుండా ఇలా యచేయడం తతను అవమానించినట్లైందన్నారు.పార్టీకోసం ఇంత సేవచేసిన తనకు గౌరవం ఇవ్వనందుకు తాను ఎంతగానోబాదపడుతునానన్నారు. అనంతరం మాట్లాడిన టిడిపి రాష్ట్ర నాయకులు పమిడిరవికుమార్‌చౌదరి మాట్లాడుతూ పార్టీ అదినేత చంద్రబాబునాయుడు రామారావుగారినిహైదరాబాద్‌కి తీసుకురమ్మనట్లు తనకు వర్తమానం అందిందని రామారావును చంద్రబాబువద్దను తీసుకెళ్లి న్యాయం జరిగేటట్లు చూస్తానన్నారు. ఈకార్యక్రమంలో చంచల్‌బాబుయా దవ్,ఒంటేరు జైచంద్రారెడ్డిబొల్లినేని వెంకట రామారావు,8మండలాలనాయకులు, కార్యకర్తలు, అబిమానులు పాల్గొన్నారు.

## ప్రతి నెల పేదల ఆకలితీరుస్తున్న ఆదర్శ దంపతులు

కావలి రూరల్, ఫిబ్రవరి 29 ప్రభాతవార్త సంయుక్త సేవా సంస్థ సభ్యులు నెల్లూరుకు చెందిన కె.శ్రీనివాసరావు, ఎన్.సి.లలిత దంపతుల కుమారుడు జై సాయిరాం భావన్ జ్ఞాపకార్ధం సంయుక్త సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు గంగపట్నం సురేంద్ర ఆధ్వర్యంలో గురువారం స్థానిక పెంకుల ఫ్యాక్టరీ చెరువుకట్ట గిరిజనులకు అన్నదానం చేశారు. సురేంద్ర మాట్లాడుతూ దంపతులైన దాతల కుమారుడు దూరమై కొన్ని సంవత్సరాలు గడిచినా ప్రతి నెల 29వ తేది ఆయన జ్ఞాపకార్ధం పేదల ఆకలితీరుస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు. ఇటువంటి వారిని ఆదర్శంగా తీసుకుని మరింతమంది ముందుకు వచ్చి పేదలకు సేవలు అందించాలని కోరారు. ఈ సందర్భంగా దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.



## పోలింగ్ బూత్‌లు నిశిత పరిశీలన చేపట్టాలి



కోవూరు,ఫిబ్రవరి29 ప్రభాతవార్త : త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి ఎన్నికల విధులు నిర్వహించే సెక్టోరియల్ అధికారులు వారి వారి పరిధిలో ఉన్న పోలింగ్ కేంద్రాలను నిశిత పరిశీలన చేపట్టాల్సిన అవసరం ఉందని కోవూరు నియోజకవర్గ ఈఆర్‌వో , స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎం. శ్రీనివాసులు అన్నారు. కోవూరులోని మండల పరిషత్ సమావేశ మందిరంలో గురువారం సెక్టోరియల్ అధికారులకు ఎన్నికలకు సంబంధించిన పలు విషయాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెక్టోరియల్ అధికారులు వారికి కేటాయించిన పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు ఎన్నికల కమిషన్ నిర్దేశించిన నియమ నిబంధనలకు లోబడి ఉన్నాయా అనే విషయాలను నిశితంగా పరిశీలించాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా ప్రతి సెక్టోరియల్ అధికారి ఈవీఎంలపై పూర్తిస్థాయిలో అవగాహన చేసుకోవాలన్నారు. ముఖ్యంగా ఎన్నికల కమిషన్ నియమావళిని ప్రతి సెక్టోరియల్ అధికారి పూర్తిస్థాయిలో చదివి ఆకళింపు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కోవూరు తహసీల్దార్ విజయశ్రీ, ఎలక్షన్ డిప్యూటీ తహసీల్దార్ మధుసూదన్‌రావు, రవికుమార్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రమణయ్య, తదితరులు ఉన్నారు.

## క్షయ వ్యాధి రహిత గ్రామాలు జిల్లాలో 36



కోవూరు,ఫిబ్రవరి29 ప్రభాతవార్త : కోవూరు మండలం పోతిరెడ్డిపాలెం గ్రామ పంచాయతీలోని పలు ప్రాంతాలను గురువారం ఇన్‌చార్జి డీఎంహెచ్‌వో , జిల్లా లెప్రసీ, ఎయిడ్స్ అండ్ టీబీ అధికారి డాక్టర్ ఎస్‌కే ఖాదర్‌వలి గతంలో టీబీ సోకి ప్రస్తుతం నయమైన వారితో ప్రత్యేకంగా పలు విషయాలపై చర్చించారు. టీబీ ముక్త భారత్ కార్యక్రమంలో భాగంగా ఐఎన్‌ఏ అధ్యక్షుడు ఎం. చంద్రశేఖర్‌రెడ్డి, ఎస్‌పీఎం హెచ్‌వోడీ ఎస్. గోవిందుతో కలిసి వారితో ప్రత్యేకంగా చర్చించారు. ప్రస్తుతం జిల్లాలో 36 గ్రామాలను టీబీ పూర్తిగా నయమైన గ్రామాలుగా గుర్తించడం జరిగిందన్నారు. ఇప్పటికే ఆ గ్రామాలను ఒకటికి రెండు పర్యాయాలు నిశితంగా పరిశీలించడమే కాకుండా ప్రత్యేకంగా గతంలో టీబీ సోకి ప్రస్తుతం పూర్తిగా నయమైన వారితో చర్చించడం జరిగిందన్నారు. జిల్లాలో గతంతో పోలిస్తే క్షయ వ్యాధి రేటు క్రమంగా తగ్గుముఖం పట్టిందన్నారు. ఇందుకు ప్రధాన కారణం ఈ వ్యాధిపై ప్రజల్లో అవగాహన పెంచేలా చర్యలు తీసుకుని, క్రమం తప్పకుండా ఈ వ్యాధి సోకిన వారికి ప్రత్యక్ష పర్యవేక్షణ ద్వారా ఈ వ్యాధి నయమయ్యేందుకు అవకాశం ఉందన్నారు. కోవూరు మండలంలో పోతిరెడ్డిపాలెం, లేగుంటపాడు, మోడేగుంట గ్రామాలను క్షయ వ్యాధి లేని గ్రామాలుగా గుర్తించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా అధికారులు గతంలో ఈ వ్యాధి సోకి ప్రస్తుతం పూర్తిగా నయమై ఇంటి దగ్గర ఉన్న వారి ఇళ్లకు వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితిపై వాకబు చేశారు. ముఖ్యంగా ఈ వ్యాధి గ్రస్తులకు ప్రభుత్వంతో పాటు దాతల సహకారంతో బలవర్ధకమైన పౌష్టికాహారం క్రమం తప్పకుండా అందజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డీసీ ఎం. సత్యనారాయణ, విజయ్‌కుమార్, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు ఉన్నారు.

## వైసీపీ దొంగలపై..టీడీపీ జనసేనల పోరాటం



నెల్లూరు ఫిబ్రవరి 29, ప్రభాతవార్త-వైద్యం మొన్న జరిగిన టీడీపీ జనసేనల తాడేపల్లి గూడెం సభను చూసి తాడేపల్లి ప్యాలెస్ దద్దరిల్లిందని, వైసీపీ దొంగలకి వ్యతిరేకంగా టీడీపీ జనసేనలు పోరాడుతున్నారని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు షేక్ అబ్దుల్‌అజీజ్ తెలిపాడు. గురువారం నగరంలోని 51వ డివిజనులో తానేవారివీధిలో అజీజ్ బాబుష్యూరిటీ-భవిష్యత్తుగ్యారెంటీ కార్యక్రమంలో ఇంటింటికి తిరుగుతూ నారాయణని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికలు రాష్ట్ర భవిష్యత్తుకి కీలకమన్నాడు. టీడీపీ జనసేన చేతులు కలిపింది వ్యక్తిగత ప్రయోజనాల కోసం కాదని, ఐదు రాష్ట్ర ప్రజల భవిష్యత్తు కోసమన్నాడు. ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలని, ప్రజలే ఏర్పాటు చేసుకున్న కూటమి ఇదన్నాడు. జగన్ రాష్ట్రాన్ని విధ్వంసంలోకి తీసుకెళ్ళాడని అబ్దుల్ వివరించాడు. జగన్ పేదలకు అన్నంపెట్టే అన్నక్యాంటీన్లను మూయించాడని, ప్రజా ప్రయోజనాల కోసం టీడీపీ సూపర్ సిక్స్‌ని ప్రవేశపెట్టిందన్నాడు. రాష్ట్రాన్ని ఎలా అభివృద్ధి చేయాలని బ్లూప్రింట్ టీడీపీ దగ్గర ఉందని అజీజ్ వెల్లడించాడు. ఈ కార్యక్రమంలో మీదూరి ప్రశాంత్‌కమార్, కమతం ప్రశాంత్‌కుమార్, మీదూరి అశోక్‌కుమార్, కుమార మంగళం తదితరులు పాల్గొన్నారు.

## నేడు సీఎంచే జగనన్న విద్యాదీవెన మొదటి విడత నగదు విడుదల



నెల్లూరు టౌన్, ఫిబ్రవరి 29, ప్రభాతవార్త రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 2023-24 విద్యా సంవత్సరానికి గాను జగనన్న విద్యా దీవెన మొదటి విడత నిధులను మార్చి నెల 1వ తేదీ ఉదయం 11గంటలకు విడుదల చేస్తాని జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి వై.వెంక టయ్య తెలిపారు. కళాశాలలు, ప్రిన్సిపల్స్ అందరూ వారి కళాశాల లాగిన్‌లో రెన్యువల్ ప్రెష్ దరఖాస్తుల రిజిస్ట్రేషన్, బయోమెట్రిక్ అథెం టికేషన్, ప్రిన్సిపల్ ఓటీఎ సెట్ అలాట్మెంట్ కాపీలు అప్‌లోడ్, అటెం డెన్స్, వారి కళాశాలలో చదువుతూ సచివాలయ వెర్ఫికేషన్ పూర్తి చేసిన ఆధారితంగా విద్యార్థులకు జగనన్న విద్యా దీవెన వారి ఖాతాలకు జమ అవుతుందని తెలిపారు.

## వీపీఆర్‌తో నా పయనం- కేతంరెడ్డి వినోద్‌రెడ్డి



నెల్లూరు రూరల్, ఫిబ్రవరి 29, ప్రభాతవార్త టీడీపీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సమక్షంలో మార్చి2న టీడీపీలో చేరుతున్న రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డికి మద్దతుగా కేతంరెడ్డి వినోద్‌రెడ్డి తన అనుచరులతో కలిసి భారీ ర్యాలీ చేపట్టారు. ఈసందర్భంగా జిల్లా వ్యాప్తంగా ఉన్న తన అనుచరులతో కలిసి భారీ ర్యాలీగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి నివాసానికి చేరుకున్నారు. సుమారు వెయ్యి మందితో ఈ ర్యాలీ చేపట్టారు. అనంతరం వీపీఆర్‌ను శాలువాలు, పుష్పగుచ్చాలు, గజమాలలతో ఘన సత్కారం చేశారు. నాయకులు, కార్యకర్తలు, అనుచరులు భారీగా రావడంతో నివాస ప్రాంగణం కిటకిటలాడిపోయింది. జై వీపీఆర్ నినాదంతో మార్మోగిపోయింది. ఈ సందర్భంగా కేతంరెడ్డి వినోద్‌రెడ్డి మాట్లాడుతూ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి వెంటే తన పయనమని, వచ్చే ఎన్నికల్లో ఆయన గెలుపునకు శక్తివంచన లేకుండా కృషి చేస్తామని స్పష్టం చేశారు. 15వ డివిజన్ నాయకులు అంచెల సారధి నాయుడు, 51వ డివిజన్ నాయకులు కాయల వరప్రసాద్, వెంకటేశ్వర్లు, మన్నేపల్లి వినయ్‌కుమార్, సుజన్ సింగ్ రాజ్‌పుత్, షేక్ హుస్సేన్, కుక్కా ప్రభాకర్, గార్లపాటి ప్రసాద్ రాయల్, అలెక్స్ తదితరులు పాల్గొన్నారు.